నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ శుక్రవారం 16-4-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 213 పేజీలు: 4 వెల: రూ.1/-

పాకిస్తాన్‌లో ఆందోళనలు.. ఏడుగురు మృతి

ఇస్లామాబాద్, ఏప్రిల్ 15: : పాకిస్తాన్‌లోని ఫ్రెంచ్ రాయబారిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ పాకిస్తాన్‌లో చాలా రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఏడుగురు మృతిచెందారు. దాదాపు 300 మంది పోలీసులు గాయపడ్డారు. ఈ సంఘటనల తరువాత, ఫ్రాన్స్ తన పౌరులను మూడు రోజుల్లోగా పాకిస్తాన్‌ను విడిచిపెట్టి ఫ్రాన్స్‌కు తరలిపోవాలని ఆ దేశం గురువారం తమ పౌరులకు సలహా ఇచ్చింది.

పాకిస్తాన్లోని ఫ్రెంచ్ రాయబార కార్యాలయం వద్ద నిరసనలు, హింసాత్మక సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వారం చివరికల్లా పాకిస్తాన్‌లోని ఫ్రెంచీ ప్రజలు స్వదేశానికి తిరిగి రావాలని ఫ్రాన్స్ ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న ఫ్రాన్స్ పౌరులందరికీ రాయబార కార్యాలయం నుంచి ఈ మెయిల్ వెళ్లింది.

చార్లీ హెబ్డో పత్రికలో మహమ్మద్ ప్రవక్తపై ప్రచురించిన కార్టూన్‌ను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆమోదించడంతో పాకిస్తాన్‌లో ఫ్రాన్స్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. పాకిస్తాన్‌తో పాటు పలు ముస్లిం దేశాలు ఫ్రాన్స్‌ను వ్యతిరేకించడం మొదలెట్టాయి. ఈ దేశాలు ఫ్రాన్స్ ఉత్పత్తుల కొనుగోలును కూడా నిలిపివేశాయి.

పాకిస్తాన్‌లో ఈ తరహా నిరసనలు ఎక్కువగా జరుగుతుండటంతో ఫ్రాన్స్ ప్రభుత్వం విచారం వ్యక్తం చేసింది. ఫ్రెంచ్ దౌత్యవేత్తను దేశం నుంచి బహిష్కరించడానికి సాద్ హుస్సేన్ రిజ్వి అనే కట్టర్ ఇస్లామిక్ మతం గురువు ఒక ఫ్రంట్ తెరిచారు. రిజ్వి పార్టీ తెహ్రీక్-ఏ-లాబ్‌బాయిక్ పాకిస్తాన్ (టీఎల్‌పీ) మద్దతుదారులు వేలాదిగా వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారు.

2000 మంది అరెస్టు

అంతకుముందు పాకిస్తాన్ ప్రభుత్వం సాద్ పార్టీ టీఎల్‌పీని ఉగ్రవాద సంస్థగా బుధవారం ప్రభుత్వం ప్రకటించ నిషేధించింది. సాద్ ఏప్రిల్ 12 నుంచి పోలీసుల అదుపులో ఉన్నాడు. రిజ్వి అరెస్టు తరువాత పంజాబ్ ప్రావిన్స్‌లో తరచుగా నిరసనలు జరుగుతున్నాయి. టీఎల్‌పీ మద్దతుదారులు పోలీసులతో ఘర్షణకు దిగడంతో ఐదుగురు పార్టీ మద్దతుదారులు, ఇద్దరు పోలీసులు మరణించారు. ఇప్పటివరకు 2000 మందిని అరెస్టు చేశారు.

హింస కారణంగా బైషాకీ పండుగ సందర్భంగా రావల్పిండికి బయల్దేరిన 815 మంది భారతీయ సిక్కులు అక్కడే చిక్కుకుపోయారు. వీరిని క్షేమంగా ఇండియాకు రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారి కుటుంబీకులు కోరుతున్నారు. వారిని సురక్షితంగా తిరిగి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి

మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్ 15:: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఫతేనగర్ డివిజన్ పరిధి శివాలయం రోడ్డులో రూ. 19 లక్షల నిధులతో తాగునీటి పైప్‌లైన్ పనులకు డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు నివారించడం కోసం కోట్లాధి నిదులు కేటాయించి రిజర్వాయర్లు నిర్మించినట్లు తెలిపారు. ఆయా రిజర్వాయర్ల ద్వారా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు తాగునీటి వసతిని మెరుగుపరి చినట్లు ఆయన పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్‌లో అన్ని ప్రాంతాల ప్రజలకు తాగునీటి ఇబ్బందులను నివారించినట్లు చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు నడుస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సుప్రజ, నాయకులు కె రాములు, కె భిక్షపతి, సతీశ్, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, కె రాము, కె కీర్తి, శంకర్‌గౌడ్, సురేంద్‌నాయుడు, రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

ఏపీలో కరోనా విశ్వరూపం.. ఒక్కరోజే 5,086 కరోనా కేసులు

హైదరాబాద్, ఏప్రిల్ 15:ఏపీలో కరోనా కేసులు భారీగా నమోదవుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 35,741 కరోనా పరీక్షలు నిర్వహించగా 5,086 మందికి పాజిటివ్ అని తేలింది. ఒకే రోజు కరోనాతో 14 మంది మరణించారు. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 835 కొత్త కేసులు నమోదయ్యాయి. కర్నూలు జిల్లాలో 626, గుంటూరు జిల్లాలో 611, శ్రీకాకుళం జిల్లాలో 568, తూ.గో. జిల్లాలో 450, విశాఖ జిల్లాలో 432, కృష్ణా జిల్లాలో 396, అనంతపురం జిల్లాలో 334, విజయనగరం జిల్లాలో 248, ప్రకాశం జిల్లాలో 236, నెల్లూరు జిల్లాలో 223, కడప జిల్లాలో 96, ప.గో. జిల్లాలో 31 మందికి కరోనా సోకినట్టు గుర్తించారు.

గత 24 గంటల్లో 1,745 మంది కరోనా నుంచి కోలుకోగా చిత్తూరు జిల్లాలో ఐదుగురు, అనంతపురం, కర్నూలు, విశాఖ జిల్లాలలో ఇద్దరు చొప్పున, గుంటూరు, కడప, కృష్ణా జిల్లాలలో ఒక్కొక్కరు చొప్పున కరోనాతో మరణించారు. ఏపీలో ఇప్పటివరకు 9,42,135 పాజిటివ్ కేసులు నమోదు కాగా 9,03,072 మంది కరోనా నుంచి కోలుకున్నారు. అటు యాక్టివ్ కేసుల సంఖ్య కూడా 31,710గా నమోదైంది. కరోనా మరణాల సంఖ్య 7,353గా ఉంది. కాగా బుధవారం ఒక్కరోజే ఏపీలో 6,28,961 మందికి కరోనా వ్యాక్సిన్ వేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

చరిత్రలో నేటినిజం



అటవీ శాఖ ఉద్యోగులు విధిగా వ్యాక్సిన్ వేసుకోవాలి

హైదరాబాద్, ఏప్రిల్ 15:హైదరాబాద్ : కరోనా సెకండ్ వేవ్ విస్తరిస్తున్న నేపథ్యంలో అటవీ శాఖ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ విధిగా వ్యాక్సిన్ వేసుకోవాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశించారు. కరోనా వైరస్ ప్రబలుతున్న నేపథ్యంలో గురువారం అరణ్య భవన్‌లో అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

అటవీ ఉద్యోగులు ఈ వైరస్ భారిన పడకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇప్పటి వరకు ఎంత మంది ఉద్యోగులు వ్యాక్సిన్ తీసుకున్నారు? ఎంతమందికి కరోనా వైరస్ సోకింది? ఈ కరోనా మహమ్మారి వల్ల ఎంతమంది అటవీ ఉద్యోగులు మరణించారు? అని మంత్రి ఆరా తీశారు. అటవీ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బంది నుంచి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు వ్యాక్సిన్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎస్) ఆర్. శోభను ఆదేశించారు.

ఫ్రంట్ లైన్ వారియర్స్ తో సమానంగా విధులు నిర్వహిస్తున్న అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అందరికీ వాక్సిన్ ఇచ్చేలా జిల్లా వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత యేడాది నుంచి అటవీ శాఖలో 236 మంది ఉద్యోగులు కొవిడ్ బారిన పడ్డారని, ఇప్పటి వరకు 11 మంది మరణించారని పీసీసీఎఫ్ తెలిపారు.అటవీ ఉద్యోగులు, సిబ్బంది మరణా లపై మంత్రి విచారం వ్యక్తం చేశారు. వైద్యం, ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్య ఉన్నా అరణ్య భవన్ కు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

యూనివర్సిటీలు, కాలేజీలకు యూజీసీ విజ్ఞప్తి

ఢిల్లీ, ఏప్రిల్ 15: : దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను తలచుకుంటూ, వారు చేసిన పోరాటాలను, త్యాగాలను స్మరించుకునే ఉద్దేశ్యంతో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించాల్సిందిగా కళాశాలలను, విశ్వవిద్యాలయాలను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) కోరింది. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆజాదీ కా అమృతోత్సవ్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా సూచించింది.స్వాతంత్ర్య సమరయోధులపై రాసేందుకు విద్యార్థులను ప్రోత్సహించాల్సిందిగా యూజీసీ పేర్కొంది. ఈ చర్య విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తుందని తెలిపింది.

ఆహ్వానము

ఉదయ సాహితి
కరీంనగర్ శాఖ, తెలంగాణ
ఆధ్వర్యంలో

"తేనియలు" రూపకర్త నలమాచు విజయ ప్రసాద్ సంపాదకత్వంలో

"అక్షర తేనియలు" నూతన కవితా సంకలనం

గ్రంథావిష్కరణ మరియు తేనియల పురస్కారాల ప్రదానోత్సవం

తేది : 18-04-2021 ఆదివారం ఉదయం 10.00 గంటలకు
వేదిక : ప్రెస్‌భవన్, కలెక్టరేట్ గేట్ ఎదురుగా, కరీంనగర్.

ముఖ్య అతిథి, ఆవిష్కర్త :
శ్రీ జి.వి.శ్యాంప్రసాద్ లాల్ గారు
అదనపు పాలనాధికారి, కరీంనగర్

సభాధ్యక్షులు :
డా॥ వైరాగ్యం ప్రభాకర్ గారు
అధ్యక్షులు, ఉదయసాహితి, కరీంనగర్.

విశిష్ట అతిథి :
శ్రీ వొడ్నాల చంద్రమౌళి గారు
ఎడిటర్, వెలుగు (V6) దినపత్రిక

అతిథులు :
శ్రీ దాస్యం సేనాధిపతి గారు
ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు
శ్రీ గాజుల రవీందర్ గారు
ప్రధాన కార్యదర్శి, సాహితీ గౌతమి, కరీంనగర్.
శ్రీ మాడిశెట్టి గోపాల్ గారు
అధ్యక్షులు, సమైక్య సాహితి, కరీంనగర్.
శ్రీ కళ్యాణం శ్రీనివాస్ గారు
ప్రముఖ కార్టూనిస్ట్ మరియు అనిమేషన్ డైరెక్టర్, హైదరాబాద్.

గ్రంథ పరిచయం :
శ్రీ అన్నాడి గజేందర్ రెడ్డి గారు
విశ్రాంత ప్రధానాచార్యులు, కవి.

గమనిక : కోవిడ్ నిబంధనల ప్రకారం మాస్క్ ధరించాలి.
గంటకు ఒకసారి సానిటైజేషన్ చేసుకోవాలి. భౌతిక దూరాన్ని తప్పనిసరిగా పాటించాలి.

తెలంగాణలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 15: తెలంగాణలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈనెల 30న తెలంగాణలోని రెండు కార్పొరేషన్‌లు, ఐదు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 16 నుంచి నామినేషన్‌ల స్వీకరణ జరగనుండగా.. ఈనెల 30న పోలింగ్ జరుగుతుంది. మే 3న ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు.

కాగా ఎన్నికలు జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. వరంగల్ పరిధిలో 66 డివిజన్లకు గానూ 5 డివిజన్లు ఎస్సీ మహిళలకు, ఎస్సీలకు-6, ఎస్టీ-1, ఎస్టీ మహిళ-1, బీసీ మహిళలకు-10, బీసీ జనరల్-10, జనరల్ మహిళలకు 16 డివిజన్లు కేటాయించారు. వరంగల్‌లో 878 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. అటు ఖమ్మంలో 60 డివిజన్లకు రిజర్వేషన్లు ఖరారు చేశారు.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రిజర్వేషన్ వివరాలు..

బీసీ ఉమెన్: 38, 42, 9, 16, 23, 33, 36, 32, 25, 54
ఎస్టీ ఉమెన్: 65
ఎస్టీ జనరల్: 2
ఎస్సీ ఉమెన్: 43, 46, 1, 3, 14
బీసీ జనరల్: 10, 12, 26, 6, 41, 39, 40, 21, 34, 20
ఎస్సీ జనరల్: 18, 15, 17, 53, 47, 37
జనరల్ ఉమెన్: 29, 48, 63, 55, 50, 57, 30, 44, 64, 28, 58, 49, 11, 8, 19, 24, 59
జనరల్: 62, 22, 31, 45, 51,13, 27, 4, 7, 61, 35, 66, 60, 52, 56, 5

టీజీ సెట్.. ఐదో తరగతి దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 15:గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును పొడిగించారు. టీజీ సెట్ దరఖాస్తుల గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ గురుకులాల్లో 18,560 సీట్లు, బీసీ గురుకులాల్లో 20,800 సీట్లు ఉన్నాయి. గిరిజన గురుకులాల్లో 4777 సీట్లు, జనరల్ గురుకులాల్లో 2,800 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం సీట్ల సంఖ్య 46,937 ఉన్నాయి.

తెలంగాణలో ఇవాళ, రేపు వర్షాలు!

హైదరాబాద్, ఏప్రిల్ 15:: విదర్భ పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. సముద్ర మట్టానికి 3.6 ? 5.8 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. కేరళ తీరం నుంచి ఉత్తర కర్ణాటక వరకూ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఈ క్రమంలో రాగల మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇవాళ, రేపు ఒకట్రెండు చోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల వాతావరణం చల్లబడిన విషయం తెలిసిందే. గత రెండు రోజుల నుంచి ఈదురుగాలులు వీస్తున్నాయి.

పిడుగు పాటుకు ఆవు మృతి

రంగారెడ్డి, ఏప్రిల్ 15:రంగారెడ్డి : పిడుగు పడి వు మృతి చెందింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జిల్లాలోని కందుకూరు మండల నేదునూరు అనుబంధ గ్రామం మాన్యగూడ గ్రామానికి చెందిన రైతు గుంగుల చంద్రశేఖర్‌రెడ్డి తన పశువులను వ్యవసాయ పొలంవద్ద కట్టేసిన ఆవు పిడుగు పడి ఆవు మృతి చెందింది. సుమారు రూ.70వేల విలువ గల తన ఆవు మృతి చెందడంతో రైతు కన్నీరుమున్నీరయ్యాడు. అధికారులు విచారణ జరిపి ఆదుకోవాలని ఆయన కోరారు

కరోనాపై తెలంగాణ సీఎస్ ఉన్నతస్థాయి సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 15:: రాష్ట్రంలో కొవిడ్-19కు సంబంధించి ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ గురువారం బీఆర్కే భవన్‌లో ఆయా శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కరోనా నుంచి కోలుకున్న తర్వాత సీఎస్ సోమేశ్ కుమార్ తొలిసారిగా ఈ సమీక్ష నిర్వహించారు.

సమీక్ష సందర్భంగా సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. కొవిడ్ పేషంట్ల కోసం ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో బెడ్ల సంఖ్యను పెంచడానికి చర్యలు తీసుకోవాలని, కేసులు పెరిగితే ఉత్పన్నమయ్యే పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.జిల్లాల్లో టెస్టుల సంఖ్యను పెంచడంతో పాటు, వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, కోవిడ్ అప్రోప్రియేట్ బిహేవియర్ కు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను ప్రజలు పాటించేలా నిబంధనల అమలుకు కృషిచేయాలని ఆదేశించారు. ప్రజలు మాస్కులు ధరించేలా చూడాలని, కోవిడ్ కేర్ సెంటర్లను రెట్టింపు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రులు ఆక్సీజన్ ను సక్రమంగా వినియోగించి, వృధాను అరికట్టేలా చైతన్యపరచాలని సూచించారు.

ఈ సమావేశంలో ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ఏఎమ్ రిజ్వీ, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రీతి మీనా, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ రమేశ్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, వైద్యారోగ్య

దేశ రాజధాని ఢిల్లీలో వీకెండ్ కర్ఫ్యూ

హైదరాబాద్, ఏప్రిల్ 15:కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో వీకెండ్ కర్ఫ్యూ విధిస్తున్నట్లు సీఎం కేజ్రీవాల్ ప్రకటించారు. రెస్టారెంట్లను మూసివేస్తున్నట్లు తెలిపారు. కేవలం పార్శిళ్లనే అనుమతిస్తామని పేర్కొన్నారు. అటు థియేటర్లలో 30 శాతం కెపాసిటీకే అనుమతిస్తామని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. షాపింగ్ మాళ్లు, జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్, స్పాలు, ఆడిటోరియాలను పూర్తిగా మూసివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కంగారు పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో 5వేల బెడ్లు ఖాళీగా ఉన్నాయని సీఎం కేజ్రీవాల్ ప్రకటించారు. కాగా కరోనా విజృంభణ కారణంగా ఇప్పటికే రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లోనూ నైట్ కర్ఫ్యూ విధించిన సంగతి తెలిసిందే.

తెలంగాణలో టీడీపీకి స్థానం లేదు : మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట, ఏప్రిల్ 15:: తెలంగాణలో టీడీపీ పార్టీనీ ప్రజలు ఆదరించరని, ఆపార్టీ నేతలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గుండు భూపేశ్, వివిధ పార్టీల నాయకులు మంత్రి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నేటితో సిద్దిపేటలో టీడీపీ పార్టీ ఖాళీ అయిందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో పెను మార్పులు వచ్చాయి. తెలంగాణ అంటే టీఆర్ఎస్, టీఆర్ఎస్ అంటే తెలంగాణగా మారిందని పేర్కొన్నారు.జిల్లాలో గోదావరి జలాలతో రూ.1600కోట్ల విలువ గల పంటలు పండుతున్నాయి. ఒకనాడు కాలం కాక కరువుతో పట్టణంలో అంబలి కేంద్రం ఏర్పాటు పెట్టుకునేవాళ్లం. నేడు పసిడి పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక 18సార్లు పెట్రోల్ ధరలు పెంచిందని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తుందని మండిపడ్డారు. కేంద్రం బడ్జెట్ లో రాష్ట్రానికి ఇచ్చే గ్రాంట్ లో రూ.25వేల కోట్లు కోత పెట్టింది. బీజేపీ నాయకులపై కేసులు పెడుతూ లోంగదీసుకునే ప్రయత్నం చేస్తుందని మంత్రి ఆరోపించారు.

కోవిడ్ టీకా తీసుకున్న సీఎం నితీశ్ కుమార్

పాట్నా, ఏప్రిల్ 15:: బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇవాళ కోవిడ్ టీకా తీసుకున్నారు. ఆయనతో పాటు ఇద్దరు మంత్రులు కూడా పాట్నా హాస్పిటల్‌లో టీకాలు వేయించుకున్నారు. టీకాలు తీసుకున్న వారిలో డిప్యూటీ సీఎంలు తార్‌కిషోర్ ప్రసాద్, రేణూ దేవీలు ఉన్నారు. కోవిడ్ టీకా తీసుకున్న నేపథ్యంలో సీఎం నితీశ్ మీడియాతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ టెస్ట్ చేయించుకోవాలన్నారు. అర్హులైన వారు వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కోవిడ్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామన్నారు. గవర్నర్ నేతృత్వంలో ఈ నెల 17వ తేదీ అఖిల పక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

మా పార్టీనే చావు నోట్లో పెట్టాం: జానారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 15:హాలియా సభలో సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి స్పందించారు. తన ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ తెచ్చానన్న సీఎం కేసీఆర్ వ్యాఖ్యలకు జానారెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఒక్కరే త్యాగం చేశారా? అని ప్రశ్నించారు. తమ మంత్రి పదవులకు రాజీనామా చేశాకే తమ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. తాము కాంగ్రెస్ పార్టీని చావు నోట్లో పెట్టి తెలంగాణ తెచ్చామని స్పష్టం చేశారు.

తన రాజకీయ జీవితంలో తానెప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని? తనకు మంత్రి పదవి ఇవ్వాలని కూడా తాను ఎవర్నీ అడగలేదన్నారు. తన ఇంట్లోనే తెలంగాణ జేఏసీ పుట్టిందన్నారు. మావోయిస్టులతో చర్చలకు తానే కారణమని జానారెడ్డి పేర్కొన్నారు. అటు మండల కేంద్రాలను ఏర్పాటు చేసింది తానేనని జానా స్పష్టం చేశారు.

పొయ్ లా బొయిసాఖ్ సందర్భంలో శుభాకాంక్ష లు తెలిపిన ప్రధాన మంత్రి

హైదరాబాద్, ఏప్రిల్ 15:ప్రపంచ వ్యాప్తం గల బాంగ్లా భాషీయులకు, అలాగే భారతదేశం లోని బాంగ్లా భాషీయుల కు పొయ్ లా బొయిసాఖ్ సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

వారికి 'శుభొ నబొ బర్షొ' శుభాకాంక్షల ను ప్రధాన మంత్రి వ్యక్తం చేస్తూ, 'బంగాల్ కు చెందిన వారి లో జీవనం పట్ల కనిపించే ప్రేమ, ఉత్సాహం తాలూకు ఉల్లాసం నిజాని కి మనస్సు ను స్పర్శించేటటువంటివి. పొయ్ లా బొయిసాఖ్ సందర్భం లో భారత్ లోను, ప్రపంచం అంతటా ఉన్నటువంటి బాంగ్లా భాషీయుల కు ఇవే నా హృదయపూర్వక శుభకామన లు. నూతన సంవత్సరం అందరికీ సమృద్ధి ని, ప్రసన్నత ను, చక్కనైన ఆరోగ్యాన్ని ప్రసాదించేటట్లు ఆ ఈశ్వరుడు అనుగ్రహించు గాక' అని ఒక ట్వీట్ లో పేర్కొన్నారు.

ఏపీ స్పీకర్ సభలో అలజడి.. నిరుద్యోగి ఆత్మహత్యాయత్నం

శ్రీకాకుళం ఏప్రిల్ 15:: ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర మంత్రి అప్పలరాజు పాల్గొన్న వాలంటీర్ల సత్కార సభలో ఒక నిరుద్యోగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి అలజడి సృష్టించాడు. గతంలో తాను ఆముదాలవలస మున్సిపాలిటీలో తాత్కాలిక ప్రాతిపదికన స్వీపర్‌గా పనిచేశానని, అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత తనను తొలగించారని లొట్టి అనిల్ కుమార్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయంపై తాను స్పీకర్, మంత్రికి వినతిపత్రం ఇద్దామని వేదిక పైకి వెళ్లేందుకు ప్రయత్నించ్చానని, తనను కొంతమంది వేదికపైకి వెళ్లనీయకుండా అడ్డుకోవడంతో మనస్థాపంతో బ్లేడుతో చేతిపై, మేడపై కోసుకునేందుకు యత్నించానని యువకుడు పేర్కొన్నాడు. కాగా అక్కడే ఉన్న పోలీసులు ఆ యువకుడిని పట్టుకుని అతని చేతిలో ఉన్న బ్లేడును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో స్వల్పంగా గాయపడిన అనిల్ కుమార్‌ను అధికారులు శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

స్వర్గీయ శ్రీ చౌడారపు సుదర్శన్ గారి స్మృత్యర్థం వారి కుమారుడు శ్రీచౌడారపు శ్రీధర్ గారు మరియు

సినీవాలి Online Weekly Magazine తెలుగు సాహిత్య వారపత్రిక

సంయుక్త నిర్వహణలో

"ఏ జిల్లా ఏ జిల్లా" కవితల పోటీ

జిల్లాకు ఒక ఉత్తమ కవిత చొప్పున తెలంగాణలోని ముప్పై మూడు జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలు, ఒక బహుమతి ప్రవాస ఆంధ్రులు(ఇతర రాష్ట్రాలు) ఒక బహుమతి ప్రవాస భారతీయులకు(ఇతర దేశాలు) చొప్పున

మొత్తం 48 బహుమతులు, ఒక్కొక్కరికి రూ.500/- చొప్పున

కవిత ప్రచురించిన రోజునే గూగుల్ పే ద్వారా పంపబడుతుంది.

కవులారా కలాలు ఝుళిపించండి..! సినీవాలి వారపత్రిక విజయపథంలో మీరూ భాగస్వాములు కండి!!

శ్రీ చౌడారపు శ్రీధర్
జాయింట్ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ ప్రభుత్వం

చౌడారపు శ్రీధర్ నిర్మల్ జిల్లాలో జన్మించారు. గ్రూప్ వన్ అధికారిగా ఎంపికయిన ప్రతిభాశాలి. ప్రస్తుతం రాష్ట్రస్థాయి అధికారిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. చక్కని పొందికైన కుటుంబం. వారి శ్రీమతి శారద నమస్కరులైన గృహిణి. పిల్లలను చక్కగా తీర్చిదిద్దుతున్నారు. పెద్దకూతురు శ్రద్ధ ఈ మధ్యనే ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎన్‌బిటి, భోపాల్ వెళ్లింది. రెండవ కూతురు శ్రావ్య ఇక్కడే చదువుతుంది.
నమస్యలకు స్పందించే గుణం, ఆర్తత కలిగి ఉండడమే ఉత్తమ కవి లక్షణాలు. అటువంటి లక్షణాలు పుష్కలంగా ఉన్న శ్రీధర్ గారు మంచి కవి.
నమస్య మూలాలను అర్థం చేసుకుని ఆ సమస్యలను సుమధుర తెలుగు భాషలో పొదిగి కవితలల్లుతున్నారు. ఈ మధ్యనే స్వర్గస్థులైన వారి నాన్నగారు శ్రీ చౌడారపు సుదర్శన్ మరణం ఆయనను విషాదంలో ముంచెత్తింది. అందుకే వారి స్మృత్యర్థం ఈ కవితల పోటీ నిర్వహిస్తున్నారు.
ప్రతి పత్రికనూ పోషించే విశాల హృదయమున్న మహారాజు శ్రీధర్‌గారు.

- సబ్జెక్ట్ మీ ఇష్టం.
- ఒక్కొక్కరు ఒక్క కవిత మాత్రమే పంపాలి.
- వర్డ్ ఫార్మాట్ లో పంపిన కవితలు మాత్రమే పరిశీలనకు స్వీకరించబడతాయి.
- పాఠకులకు బోర్ కొట్టనంత నిడివిలో ఉంటే బెటర్.
- సినీవాలి పత్రిక కోసం ప్రత్యేకంగా రాసిన కవితలను పంపండి.
- కవిత మీ స్వంతమేననీ, ఇంతకుముందెక్కడా ప్రచురణ కానీ ప్రసారం కానీ కాలేదనీ, మరే పత్రిక పరిశీలనలోనూ లేదని హామీ పత్రం జత చేయడం మర్చిపోకండి.

ఎంపికలో ఎవరి ప్రమేయమూ, ప్రభావమూ ఉండదు. కాబట్టి మంచి కవితలనే ఎన్నుకుంటాము.

డా॥ప్రభాకర్ జైనీ
ప్రధాన సంపాదకులు

కవితలు మాకు చేరడానికి చివరి తేదీ 15మే 2021

మీ కవితలను పంపిచాల్సిన మెయిల్ ఐడి:

cineevaaliweekly@gmail.com

జయహెూ కవీ!! జయహెూ చౌడారపు శ్రీధర్!! జయహెూ సినీవాలి!!!

రియల్ ఎస్టేట్‌రంగంలో హైదరాబాద్ అగ్రస్థానం...!

('ప్రోప్‌టైగర్ – జెయల్‌యల్ ఇండియా' తాజా నివేదిక ఆధారంగా)

కరోనా రెండవ వేవ్ విజృంభనను అధిగమిస్తూ గత సంవత్సరి తైతైతైమాసికం అక్టోబర్–డిసెంబర్ 2020తో పోల్చితే, 2ల్రి తైతైతైమాసికం జనవరి–మార్చిలో భారత మహానగరాల్లో నివాస గృహాలకు 12 శాతం గిరాకీ పెరిగిందని 'ప్రోప్‌టైగర్ – జెయల్‌యల్ ఇండియా' విడుదల చేసిన తాజా నివేదిక తెలియజేసింది. భారతదేశంలోని 8 ముఖ్య నగరాల్లో రియల్ ఎస్టేట్ రెసిడెన్షియల్ వ్యాపారంలో 66,176 గృహాలు/అపార్ట్‌మెంట్లు అమ్మడం జరిగిందని నివేదిక వివరించింది. కరోనాకు పూర్వం జర్చి 2020 తైతైతైమాసికంతో పోల్చితే 2021 మ్ర తైతైతైమాసికంలో నివాస గృహాల అమ్మకాలు 8 శాతం తగ్గాయని తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగుళూరు, చెన్నై, కోల్‌కతా, ముంబాయ్ మెట్రో ప్రాంతం, యన్‌సిఆర్–న్యూ ఢిల్లీ (నేషనల్ కాపిటల్ రీజియన్) మరియు పూనె మహానగరాల్లో నివాస గృహాల వివరాలను ప్రోప్‌టైగర్–జెయల్‌యల్ సంస్థ క్రోడీకరించింది.

దేశీయ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వార్షికవృద్ధి విశ్లేషణ ప్రకారం హైదరాబాద్ మరియు అహ్మదాబాద్ నగరాల్లో నివాస గృహాల మరియు ఆఫీక్ స్పేస్ లీజుల్లో రేట్లు అత్యధికంగా 5 శాతం పెరగడం గమనించారు. మార్చి–2021లో హైదరాబాద్ నగరంలో చదరపు అడుగు సగటు ధర రూ: 5,713/– నమోదు కాగా అహ్మదాబాద్‌లో రూ: 3,234/– రికార్డు అయ్యింది. ముంబాయ్ నగరంలో నివాస గృహాల ధరల్లో ఎలాంటి మార్పు కనిపించ లేదు. బెంగుళూరు, చెన్నై, పూనె నగరాల్లో 3 శాతం ధరలు పెరగగా, కోల్‌కతా మరియు ఢిల్లీ రాజధాని ప్రాంతంలో 1 శాతం వరకు వృద్ధి కనిపించిందని సంస్థ నివేదిక బయట పెట్టింది. జాతీయ చదరపు అడుగు సగటు ధర రూ: 6,234/–గా నమోదు అయ్యింది. పట్టణ గృహాలకు డిమాండ్ పెరిగినప్పటికీ అమ్మకం కాకుండా మిగిలిన లేదా అమ్మకానికి సిద్ధంగా ఉన్న (ఓవర్‌హాంగ్) గృహాల సంఖ్య 7,05,344 ఉండగా, వీటిలో 54 శాతం పూనె మరియు ముంబాయ్ మహానగరాల్లోనే ఉండడం విశేషం. ఇదే వేగంతో అమ్మకాలు జరిగితే ఓవర్‌హాంగ్ గృహాలను పూర్తిగా అమ్మటానికి హైదరాబాద్‌లో అతి తక్కువగా 19 మాసాలు మరియు అత్యధికంగా ఢిల్లీలో 53 మాసాలు పట్టవచ్చని అంచనా వేసింది. కోవిడ్–19 అకాలంలో ప్రభుత్వాలు రియల్ ఎస్టేట్ రంగానికి చేయూత ఇచ్చినప్పటికీ, కరోనా పూర్వపు అమ్మకాలు జరగక పోవడం గమనించారు.

హైదరాబాద్ నగరంలో జనవరి–మార్చి 2020 అమ్మకాలతో పోల్చితే జనవరి–మార్చి 2021 అమ్మకాల్లో అత్యధికంగా 38 శాతం వృద్ధి రేటు గమనించారు. చెన్నై, కోల్‌కతాల్లో 23 శాతం, ఢిల్లీలో 14 శాతం వృద్ధి కనిపించింది. గతేడాది మ్ర తైతైతైమాసికంలో 5,554 యూనిట్ల గృహాలు అమ్ముడుకాగా, ఈ ఏడాది 7,721 ఇండ్లు అమ్మడం జరిగింది. కరోనా విపత్తులో సహితం ఆఫీస్ స్పేస్ లీజుల్లో ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్ ముందుండడం సంతోషదాయకం. వైరస్ ప్రతికూలతల నడుమ కూడా ఫార్మా కేంద్రమైన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ప్రగతిపథంలో దూసుకుపోవడం, వార్షిక ధరల పెరుగుదల 13 శాతంతో సగటు చదరపు అడుగు రేటు రూ: 5,318/– పలకడం లాంటి అంశాలు ఇతర మహానగరాలకు ఆదర్శంగానే కాకుండా ఈర్షజనకంగా మారడం విశేషంగా చెప్పవచ్చు. కరోనా ప్రభంజనంలో కుదేలైన రియల్ ఎస్టేట్‌కు ఊపిరి పోయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్‌బిఐ సహకారంతో గృహ రుణాల వడ్డీ రేట్లను తగ్గించడం జరిగింది. కరోనా కోరల్లో చిక్కిన పలు రంగాలు తమ పూర్వ స్థితికి రావడంలో సఫలం కావడంతో పట్టణ గృహాలకు డిమాండ్ పెరగడం చూస్తున్నాం. పలు రంగాలలో ముఖ్యమైన నిర్మాణరంగం పుంజుకున్న సందర్భంలో ఆ రంగంలో పని చేస్తున్న అసంఖ్యాక ఉద్యోగులు మరియు అసంఘటిత, నైపుణ్యరహిత కార్మికుల కుటుంబాలు తిరిగి సర్దుకునే వెసులుబాటు దొరికినట్లు అయ్యింది. రియల్ ఎస్టేట్ రంగం చూపించిన ప్రగతినే ఇతర రంగాలు కూడా ప్రదర్శించి, దేశ ఆర్థిక స్థితి ఊపందుకోవాలని దేశ పౌరులు కోరుకుంటున్నారు.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల దత్తత, బలోపేతం, సాధికారత, విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఏఐసీటీఈ తో అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఒప్పందం

హైదరాబాద్, ఏప్రిల్ 15:అటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలను వినూత్న సాంకేతిక అంశాలతో మరింత మెరుగుపరచి వారిని ప్రపంచ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) తో అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఒప్పందం కుదుర్చుకుంది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ రోజు అటల్ ఇన్నోవేషన్ మిషన్, ఏఐసీటీఈ, నీతి ఆయోగ్, విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ లు కలసి పనిచేయాలన్న తమ నిర్ణయాన్ని ప్రకటించాయి.

దేశవ్యాపితంగా అమలు జరిగే కార్యక్రమాల్లో విద్యార్థుల నైపుణ్యాలను మెరుగు పరచడానికి వినూత్న కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించారు.

ఒప్పందంలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 7200కి పైగా ఏర్పాటైన అటల్ టింకరింగ్ ల్యాబులను (ఎటిఎల్) ఉన్నత విద్యా సంస్థల్లో పనిచేస్తున్న 2500కి పైగా ఉన్న సంస్థల ఇన్నోవేషన్ కౌన్సిళ్లతో (ఐఐసి) తొలుత అనుసంధానం చేస్తారు.

విద్యార్థులు వినూత్నంగా సృజనాత్మకంగా ఆలోచించి ప్రాజెక్టులకు రూపకల్పన చేయడానికి పాఠశాలల్లో పనిచేస్తున్న అటల్ ఇన్నోవేషన్ మిషన్ కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలను నెలకొల్పారు. విద్యార్థుల ఆలోచనా సరళిలో మార్పులు తెచ్చి వారు వినూత్నంగా ఆలోచించి నిర్ణయాలను తీసుకోవడానికి ఉన్నత విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఐఐసిలు సహాయ సహకారాలను అందిస్తున్నాయి. దీనిద్వారా విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారడానికి ప్రోత్సాహాలను అందించడం జరుగుతోంది.

ఎటిఎల్, ఐఐసి విధానాలు విద్యార్థుల శక్తిసామర్థ్యాలను పదును పెట్టి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి అవసరమైన వ్యవస్థలను కలిగివున్నాయి. ఈ రెండు వ్యవస్థలు మరింత సమర్థతతో పనిచేసేలా చూడడానికి ఎటిఎల్ లను ఐఐసి లు దత్తత తీసుకుంటాయి. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్ లు పరస్పర సహకారంతో విద్యావ్యవస్థలో వినూత్న మార్పులను అమలు చేయడానికి కార్యక్రమాలను అమలు చేస్తాయి.

పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థల మధ్య అవగాహనను మరింత మెరుగు పరచాలన్న నూతన విద్యా విధానం 2020 లక్ష్యాల సాధనకు ఈ నిర్ణయం సహకరిస్తుంది. ఆన్ లైన్ లో చదువు చెప్పడం, విద్యర్థులకు సలహాలు సూచనలను ఇవ్వడం, అందరూ కలసి ప్రాజెక్టులకు రూపకల్పన చేయడం లాంటి అంశాలకు ప్రాధాన్యత లభిస్తుంది. ఈ కార్యక్రమంతో సంబంధం ఉన్నవారందరూ దీనిలో పాల్గొంటారు.

ఒప్పందం కుదిరిన సందర్భంగా మాట్లాడిన అటల్ ఇన్నోవేషన్ మిషన్ మిషన్ డైరక్టర్ ఆర్ రమణన్ గత రెండు సంవత్సరాలుగా సాంకేతిక విద్యా మండలితో కలసి తమ సంస్థ పనిచేస్తున్నదని తెలిపారు. ఎటిఎల్‌లను వాటి విద్యార్థులను ఏఐసీటీఈ దత్తత తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. దీనివల్ల ఎటిఎల్ విద్యామెరుగుపడుతుందని తెలిపారు. ర్థుల సృజనాత్మక శక్తి మరింత మెరుగుపడతాయని అన్నారు. ఏఐసీటీఈ కేంద్రాలు విద్యార్థుల నైపుణ్యాలను సాన పెడతాయని ఆయన వివరించారు.

సమావేశంలో మాట్లాడిన ఏఐసీటీఈ చైర్మన్ డాక్టర్ అనిల్ సహస్రబుధే విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు భారతీయ విజ్ఞానం , దానితోముడిపడి వున్న ఉన్న విలువలను వారికి తెలియజేయవలసిన అవసరం ఉందని అన్నారు.

అటల్ ఇన్నోవేషన్ మిషన్ తో కుదిరిన అవగాహన వల్ల విద్యార్థులను తీర్చిదిద్దడానికి అవకాశం కల్పిస్తుందని డాక్టర్ అనిల్ సహస్రబుధే అన్నారు. సమాజానికి అవసరమైన విద్యార్థులను రెండు సంస్థలు కలసి తీర్చిదిద్దుతాయని అన్నారు. రోబోటిక్స్, మెషీన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, 3 డి, బ్లాక్‌చెయిన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ మొదలైన వాటిని ఉపయోగిస్తూ విద్యార్థులకు విలువలతో కూడిన శిక్షణను అందిస్తామని ఆనయ వివరించారు.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ (సిఐఓ) డాక్టర్ అభయ్ జెరె మాట్లాడుతూ వినూత్న దేశంగా భారతదేశం రూపుదిద్దుకోవడానికి వినూత్నంగా అలోచించి నిర్ణయాలను తీసుకొనే వ్యవస్థ అభివృద్ధి చెందవలసి ఉంటుందని అన్నారు. ఈ దిశలో అటల్ ఇన్నోవేషన్ మిషన్ అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ల మధ్య కుదిరిన అవగాహన ఉపకరిస్తుందని అన్నారు. దీనిద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న ఆలోచనతో విద్యార్థులు రూపొందుతారని ఆయన అన్నారు.

ఈ ఒప్పందం వల్ల సృజనాత్మక ఆలోచనల రూపకల్పన కోసం నిర్వహిస్తున్న పోటీల్లో పాల్గొని ఎదగడానికి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులకు అవకాశం కలుగుతుంది.

భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం 95వ వార్షికోత్సవం..

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై రచించిన నాలుగు పుస్తకాల ఆవిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 15:భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ) 95వ వార్షికోత్సవం... ఉప–కులపతుల జాతీయ సదస్సులనుద్దేశించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ దృశ్య–శ్రవణ మాధ్యమం ద్వారా ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితంపై శ్రీ కిషోర్ మక్వానా రచించిన నాలుగు పుస్తకాలను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో గుజరాత్ గవర్నర్, ముఖ్యమంత్రితోపాటు కేంద్ర–రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు పాల్గొన్నారు. అహ్మదాబాద్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాలను నిర్వహించింది. 'భారత రత్న' బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్‌కు దేశం తరఫున, ప్రజల తరఫున ప్రధానమంత్రి ఘనంగా నివాళి అర్పించారు. భారత స్వాతంత్ర్య అమృత మహోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రస్తుత సమయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు కూడా చేసుకోవడం మనకు కొత్త శక్తినిస్తుందని ఆయన అన్నారు.

ప్రపంచవ్యాప్త ప్రజాస్వామ్యానికి భారతదేశం తల్లివంటిదని, మన జీవన విధానం, నాగరికతలో ప్రజాస్వామ్యం ఒక సమగ్ర భాగమని శ్రీ మోదీ నొక్కిచెప్పారు. భారత ప్రజాస్వామ్య వారసత్వాన్ని బలోపేతం చేయడంతోపాటు దేశం ముందడుగు వేసేందుకు బాబాసాహెబ్ బలమైన పునాది వేశారని ప్రధాని పేర్కొన్నారు. బాబాసాహెబ్ సిద్ధాంతాలను ప్రస్తావిస్తూ– 'జ్ఞానం, ఆత్మగౌరవం, వినయం' అనే త్రిగుణాలను ఆయన అమితంగా పూజించే త్రిమూర్తులతో సమానంగా పరిగణించేవారని గుర్తుచేశారు. జ్ఞాన సముపార్జనతో వ్యక్తికి ఆత్మగౌరవం సిద్ధిస్తుందని, తన హక్కులేమిటో తెలుసుకునేందుకు అది తోడ్పడుతుందని పేర్కొన్నారు.

సమాన హక్కులతోనే సామాజిక సామరస్యం ఆవిష్కృతమవుతుందని, దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని చెప్పారు. బాబాసాహెబ్ చూపిన బాటలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన విద్యా వ్యవస్థపైన, విశ్వవిద్యాలయాల మీద ఉందని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)పై ప్రధానమంత్రి మాట్లాడుతూ– "ప్రతి విద్యార్థికీ కొన్ని సామర్థ్యాలుంటాయి. ఈ సామర్థ్యాలు విద్యార్థికి, బోధకులకు మూడు ప్రశ్నలు సంధిస్తాయి. మొదటిది– వారేం చేయగలరు? రెండోది– సరైన బోధన లభిస్తే వారి సామర్థ్యం ఎలా ఉంటుంది? మూడోది– వారేం చేయాలని భావిస్తున్నారు? తొలి ప్రశ్నకు జవాబు విద్యార్థిలోని అంతర్గత శక్తి. అయితే, ఈ శక్తికి వ్యవస్థాగత బలాన్ని జోడిస్తే వారి ప్రగతి విస్తరిస్తుంది... తద్వారా తామేం చేయదలచారో అది చేయగలరు" అని వివరించారు. అటుపైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వ్యాఖ్యలను ప్రధానమంత్రి ఉటంకించారు. దేశ ప్రగతిలో భాగస్వామ్యం దిశగా విద్యార్థులకు స్వేచ్ఛను, సాధికారతను ప్రసాదించే విద్య అవసరమన్న డాక్టర్ రాధాకృష్ణన్ దార్శనికతను నెరవేర్చడమే జాతీయ విద్యావిధానం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం మొత్తాన్నీ ఒక్కటిగా ఉంచే విధంగా విద్యా నిర్వహణ సాగాలని, అదే సమయంలో భారతీయ సహజ విద్యా స్వభావాన్ని కొనసాగించడంపై దృష్టి సారించాలన్నారు.

స్వయం సమృద్ధ భారతం ఆవిర్భవిస్తున్న నేపథ్యంలో నైపుణ్యాలకు డిమాండ్ పెరగటాన్ని ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ– కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా, 3డి ప్రింటింగ్, వర్చువల్ రియాలిటీ, రోబోటిక్స్, మొబైల్ సాంకేతికత, జియో–ఇన్ఫర్మాటిక్స్, అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ, రక్షణ తదితర రంగాల్లో భవిష్యత్ ప్రపంచ కూడలిగా భారత్ గుర్తింపు పొందగలదని చెప్పారు. ఈ నైపుణ్యాల అవసరాన్ని తీర్చడానికి దేశంలోని మూడు పెద్ద మెట్రోపాలిటన్ నగరాల్లో భారతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఐఐఎస్)ల ఏర్పాటు గురించి ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా ముంబైలో ఇప్పటికే ఏర్పాటైన భారత నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఐఐఎస్)లో విద్యార్థుల తొలి బ్యాచ్ మొదలైందని తెలిపారు. కాగా, 'నాస్కామ్' సహకారంతో భవిష్యత్ నైపుణ్యాల అభివృద్ధి దిశగా వినూత్న ప్రయత్నం 2018లోనే ప్రారంభఐ నైందని ప్రధానమంత్రి తెలిపారు. అన్ని విశ్వవిద్యాలయాలూ బహుళ–కోర్సులతో విద్యార్థులకు చదువులు సరళం చేయాలన్నది తమ ఆకాంక్షగా ఆయన పేర్కొన్నారు. ఈ లక్ష్యం సాధనకు కృషి చేయాల్సిందిగా ఉప–కులపతులకు ఆయన పిలుపునిచ్చారు.

ప్రజలందరికీ సమాన హక్కులు–అవకాశాలపై బాబాసాహెబ్ కట్టుబాటు గురించి శ్రీ మోదీ విశదీకరించారు. 'జన్ ధన్' వంటి పథకాలు ప్రతి వ్యక్తి ఆర్థిక సార్వజనీనతకూ తోడ్పడుతున్నాయని, 'ప్రత్యక్ష లబ్ధి బదిలీ' (డీబీటీ)ద్వారా వారి ఖాతాలకు నగదు నేరుగా జమ అవుతున్నదని ప్రధానమంత్రి గుర్తుచేశారు. బాబాసాహెబ్ సందేశం ప్రతి వ్యక్తికీ చేరేలా చేయడంలో దేశం చిత్తశుద్ధిని ప్రధాని పునరుద్ఘాటించారు. ఇందులో భాగంగా బాబాసాహెబ్ జీవితంలోని ముఖ్య ఘట్టాలకు సంబంధించిన కీలక ప్రదేశాలను 'పంచతీర్థాలు' పేరిట అభివృద్ధి చేయడాన్ని ఒక ముందడుగుగా ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా జల్‌జీవన్ మిషన్, ఉచిత గృహాలు, ఉచిత విద్యుత్, మహమ్మారి సమయంలో జీవనోపాధి మద్దతు, మహిళా సాధికారతకు తీసుకున్న వినూత్న చర్యలు బాబాసాహెబ్ కన్న కలలు సాకారమయ్యేందుకు దోహదం చేస్తున్నాయని ఆయన అన్నారు.

ఈ నాలుగు పుస్తకాలూ ఆధునిక ప్రామాణిక గ్రంథాలతో దీటైనవని, బాబాసాహెబ్ విశ్వజనీన దృష్టికోణాన్ని ఇవి వివరిస్తాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల విద్యార్థులు ఈ పుస్తకాలను విస్తృతంగా చదువుతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇందిరాపార్క్ వద్ద వైఎస్ షర్మిల దీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 15:హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద వైఎస్ షర్మిల తన దీక్షను ప్రారంభించారు. తెలంగాణలో ఖాళీగా ఉన్న 1.91 లక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని షర్మిల డిమాండ్ చేస్తున్నారు. ఆమె ఈ దీక్షను 72 గంటల పాటు నిర్వహించాలని భావిస్తుండగా తెలంగాణ ప్రభుత్వం ఒక్కరోజుకు మాత్రమే అనుమతి జారీ చేసింది. దీంతో ఈ రోజు సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే షర్మిల తన దీక్షను నిర్వహించుకోవడానికి పోలీసులు అనుమతి ఇచ్చారు. అయితే ఆమె ఎప్పటివరకు దీక్ష చేస్తారన్న విషయంపై సందిగ్ధత నెలకొంది. కాగా నిరుద్యోగుల కోసం దీక్ష చేస్తానని ఇటీవల నిర్వహించిన ఖమ్మం సభలో షర్మిల ప్రకటించిన విషయం విదితమే.

ఒక పక్క కేసులు.. మరో పక్క క్లాసులు.. పట్టించుకోని ఏపీ

హైదరాబాద్, ఏప్రిల్ 15:ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలల్లో కరోనా పాజిటివ్ కేసులు కలకలం రేపుతున్నాయి. గుంటూరు జిల్లా ఈపూరు మోడల్ స్కూల్‌లో ఐదుగురు 6వ తరగతి విద్యార్థినులకు కరోనా సోకింది. వారిని ఇంటికి పంపి, మిగతా వారికి క్లాసులు నిర్వహిస్తున్నారు. అటు అనంతపురం జిల్లా బుక్కపట్నం బాలికల పాఠశాలలో ఆరుగురు పదో తరగతి విద్యార్థులకు పాజిటివ్ వచ్చింది. కృష్ణా జిల్లా గొట్టిముక్కల జెడ్పీ హైస్కూల్, పడమట కేబీసీ పాఠశాల, నెల్లూరు జిల్లా ఆదూరుపల్లిలో కరోనా కేసులు నమోదయ్యాయి.

ఏపీలోని స్కూళ్లలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వంలో చలనం ఏ మాత్రం లేదు. విద్యార్థులు కరోనా కారియర్లుగా మారి.. తల్లిదండ్రులకు, ముసలివాళ్లకు కరోనా అంటించే ప్రమాదముంది. ఇక పరీక్షల వాయిదా ఉండదని, తప్పకుండా ఉంటాయని సర్కారు చెబుతోంది. ఈ నిర్ణయంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వస్తోంది. కరోనా తగ్గే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరుతున్నారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో మెడికల్ కాలేజీలు తప్ప మిగిలిన విద్యాసంస్థలన్నీ మూసివేశారు. మళ్లీ ప్రభుత్వం చెప్పేవరకు విద్యాసంస్థలు తెరవొద్దని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాత్రం

మాజీ మంత్రి దేవినేని ఉమకు సీఐడీ నోటీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 15:తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. సీఎం జగన్ మాటలను వక్రీకరించిన కేసులో కర్నూలు సీఐడీ కార్యాలయంలో హాజరుకావాలని పేర్కొంది. ఏప్రిల్ 7న మీడియా సమావేశం నిర్వహించిన ఉమ.. సీఎం జగన్ వీడియోలను మార్ఫింగ్ చేసి ప్రదర్శించారని జగన్ తరపు న్యాయవాది సీఐడీకి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన అధికారులు, కర్నూలు రావాలని నోటీసులు ఇచ్చారు. ఈ మేరకు 464, 465, 468, 469, 470, 471, 505, 120 (బి) సెక్షన్‌ల కింద దేవినేని ఉమాపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రెస్‌మీట్‌లో ప్రదర్శించిన వీడియోలు కూడా తీసుకురావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

వారెంట్ల అమలు ద్వారానే పెండింగ్ కేసులు పరిష్కరించబడుతాయి

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్. ఏప్రిల్ 15 (నేటినిజం ప్రతినిధి):వారెంట్ల అమలుద్వారానే సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించబడుతాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. వ్యూహాత్మకంగా ముందుకుసాగుతూ పెండింగ్ వారెంట్లను వేగవంతంగా అమలుచేయాలని పిలుపునిచ్చారు.

గురువారంనాడు సమన్లు,వారెంట్లు, మెడికల్‌సర్టిఫికెట్ల విభాగాలకు చెందిన పోలీసులకు కమిషనరేట్ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ వారెంట్ల అమలుకోసం తలపెట్టిన ఆపరేషన్ తలాష్ ప్రత్యేక ప్రభావితం చూపుతోందన్నారు. ఆపరేషన్ తలాష్‌లో భాగంగా ఇప్పటి వరకు 67 పెండింగ్ వారెంట్లను కమిషనరేట్ పోలీసులు అమలు చేశారని తెలిపారు. దీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉన్న వారెంట్లను పలు కేసులు పరిష్కారంకాలేకపోతున్నాయని, గతకొన్ని సంవత్సరాల నుండి వివిధ కేసుల్లో పరారీలో ఉన్న నిందితులపై ఉన్న వారెంట్లను అమలు చేసేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ముందుకుసాగితే ఆశించిన ఫలితాలను సాధించవచ్చని చెప్పారు. గత రెండునెలల వ్యవధిలో అమలైన వారెంట్లపై పోలీస్‌స్టేషన్ల వారీగా సమీక్షించారు. కరీంనగర్ టౌన్ డివిజన్ విభాగానికి చెందిన బృందాలు చురుకుగా పనిచేస్తూ ఆశించినస్థాయిలో పెండింగ్ వారెంట్లను అమలు చేశాయని అభినందించారు. నూతనోత్సాహంతో పనిచేస్తూ దీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉన్న వారెంట్లను వేగవంతంగా అమలు చేసే వివిధస్థాయిలకు చెందిన పోలీసులకు రివార్డులను అందజేస్తామని, నామమాత్రంగా పనిచేసే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెండింగ్ వారెంట్ల అమలులో కొన్ని అవరోధాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటూ అమలు చేయాలని పేర్కొన్నారు. కమిషనరేట్‌వ్యాప్తంగా 480వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. పెండింగ్ వారెంట్ల అమలులో చురుకుగా పనిచేస్తున్న కరీంనగర్ టౌన్ డివిజన్‌కు చెందిన పోలీసులను స్ఫూర్తిగా తీసుకుని మిగతా డివిజన్లకు చెందిన పోలీసులు పట్టుదలతో కృషిచేస్తూ పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని తెలిపారు. ఈనెల చివరి వరకు ఆపరేషన్ తలాష్ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్, ఇన్స్‌పెక్టర్లు శ్రీధర్, సిహెచ్ నటేష్, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీపై సీఈసీకి ఫిర్యాదు చేసిన బీజేపీ

హైదరాబాద్, ఏప్రిల్ 15:తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నిక నేపథ్యంలో వైసీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఏపీ బీజేపీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వర్చువల్ విధానంలో వారు తమ ఫిర్యాదును సీఈసీకి నివేదించారు. తిరుపతి బరిలో పోలింగ్ భద్రత, తదితర అంశాలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. వాలంటీర్లను రాజకీయ లబ్ధికి వినియోగిస్తున్నారని బీజేపీ బృందం తన ఫిర్యాదులో పేర్కొంది.

అటు వైసీపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తి పోటీకి అనర్హుడని సీఈసీకి వివరించామని బీజేపీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు వెల్లడించారు. గురుమూర్తి అన్యమతానికి చెందిన వ్యక్తి అనేందుకు తగిన ఆధారాలను అందజేశామన్నారు. గురుమూర్తి అనర్హత అంశంపై విచారణ జరపాలని కోరామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరామని పేర్కొన్నారు.

కరోనా ఎఫెక్ట్: రాజన్న దర్శనాలు రద్దు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 15 (నేటినిజం ప్రతినిధి):తెలంగాణలో కరోనా వైరస్ విజృంభణ నేపథ్యంలో వేములవాడ రాజన్న ఆలయంలో ఐదు రోజుల పాటు భక్తుల దర్శనాన్ని నిలిపివేయనున్నారు. దర్శనాలు నిలిపివేస్తూ దేవాదాయ శాఖ అధికారులు అనుమతి నిర్ణయం చేశారు. ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు ఆలయాన్ని మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ నెల 21న రాజన్న సన్నిధిలో అర్చకుల సమక్షంలోనే సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. స్వామి వారి నిత్య పూజలు, సీతారాముల కల్యాణం అంతర్గతంగా నిర్వహించేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

సీతారాముల కల్యాణం..రథోత్సవం రద్దు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 15 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 21న శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా జరిగే భక్తోత్సవ కల్యాణం, రథోత్సవాలను రద్దు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి హరికిషన్ తెలిపారు. గత మార్చి 31న శివక కల్యాణోత్సవం పూర్తి అంతర్గతంగా తగిన బందోబస్తుతో నిర్వహించినా భక్తుల రద్దీని నియంత్రించడం సాధ్యం కాలేదని, తద్వారా వేలాది మంది భక్తులు రోడ్డుపై గుమిగూడినట్లు వివరించారు. ఈ కారణంగా ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు భక్తుల దర్శనం, కోడె మొక్కు, ఇతర పూజా కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆయా తేదీల్లో భక్తులకు దేవస్థానం ధర్మశాలలో గదుల కేటాయింపు జరగదని, భక్తులు గమనించి సహకరించాలని కోరారు. కాగా, ఆన్‌లైన్ ద్వారా మొక్కుబడి పూజలకు సదుపాయం కల్పించామని, భక్తులు టీఎస్ మీసేవ 2.0 లేదా టీ యాప్ ఫోలియో ద్వారా మొక్కుబడుల రుసుము చెల్లిస్తే వారి గోత్రనామాలపై మొక్కుబడి పూజలు జరిపిస్తామని తెలిపారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన తయారీ విభాగం ఐఎంపిసిఎల్ రూ. 160 కోట్లు దాటిన ఆదాయంతో అత్యధిక టర్నోవర్ సాధించింది.

హైదరాబాద్, ఏప్రిల్ 15:ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన ప్రభుత్వ రంగ ఉత్పాదక విభాగమైన ఇండియన్ మెడిసిన్స్ ఫార్మాస్యూటికల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఎంపిసిఎల్) 2020-21 ఆర్థిక సంవత్సరానికి సుమారు 164.33 కోట్ల రూపాయల టర్నోవర్‌ను నమోదు చేసింది. ఇది కంపెనీ చరిత్రలో సాధించిన అత్యధిక ఆదాయం మరియు సుమారు 12 కోట్ల రూపాయల అధిక లాభం నమోదైంది. అంతకుముందు సంవత్సరంలో 2019-20 సంస్థ యొక్క ఉత్తమ ఆదాయ గణాంకాలు రూ .97 కోట్లు. కొవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో ఆయుష్ ఉత్పత్తులు మరియు సేవలను ప్రజలు మరింతగా ఆదరిస్తున్నారనడానికి ఈ పెరుగుదల నిదర్శనంగా చెప్పవచ్చు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్‌వో) ఇటీవల మార్చి 2021 లో కొన్ని పరిశీలనలకు లోబడి డబ్లుహెచ్‌వో-జిఎంపీ/సివోపిపి ధృవీకరణ కోసం 18 ఆయుర్వేద ఉత్పత్తులను సిఫారసు చేసింది. ఐఎంపిసిఎల్ ఖ్యాతిలో ఇది మరో కలికితురాయి. అత్యున్నత తయారీ పద్ధతులు /ఔషధ ఉత్పత్తి యొక్క సర్టిఫికేట్ (డబ్లుహెచ్‌వో-జిఎంపీ/సివోపిపి) 'తనిఖీ నిర్వహించిన తరువాత ఆయా సంస్థలకు అందించే ధృవీకరణ పత్రం ఇది. ప్రపంచ స్థాయిలో నాణ్యమైన ఔషధాల ఎగుమతి కార్యకలాపాలను ప్రారంభించడానికి ఈ ధృవీకరణ పత్రం ఐఎంపిసిఎల్‌కు సహాయపడుతుంది.

దేశంలో ఆయుష్ ఔషధాల తయారీదారులలో అత్యంత విశ్వసనీయ తయారీదారులలో ఒకటి ఐఎంపిసిఎల్. ప్రత్యేకమైన ప్రామాణికతకు ఈ సంస్థ ప్రసిద్ధి చెందింది.

కొవిడ్-19 మహమ్మారి సమయంలో ఇది దేశ అవసరాలను అతి తక్కువ సమయంలో తీర్చగలిగింది. రోగనిరోధకశక్తిని పెంపొందించడానికి ఉపయోగపడే ఆయుర్‌రక్ష ఇమ్యునోబూస్టింగ్ కిట్‌ను కేవలం రూ.350కే అందించింది. ఇది తక్కువ ధర కలిగిన కిట్లలో ఒకటి మరియు అమెజాన్‌లో కూడా ఇది లభిస్తుంది.

గత రెండు నెలల్లో ఇలాంటి కిట్లు దాదాపు 2 లక్షలు అమ్ముడయ్యాయి.

ప్రస్తుతం ఐఎంపిసిఎల్ వివిధ రకాల వ్యాధుల కోసం 656 క్లాసికల్ ఆయుర్వేదిక్, 332 యునాని మరియు 71 యాజమాన్య ఆయుర్వేద ఔషధాలను తయారు చేస్తోంది. ఎసెన్షియల్ డ్రగ్ లిస్ట్ (ఇడిఎల్) ప్రకారం పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలకు మరియు 25 కొత్త యాజమాన్య ఆయుర్వేద ఔషధాలకు ఇది సహకారం అందించింది.

ఐఎంపిసిఎల్‌తో వ్యాపారం చేస్తున్న ప్రతి ప్రభుత్వ సంస్థ వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు స్థిరమైన సహకారాన్ని అందించినందుకు మరియు కొవిడ్-19 మహమ్మారి సమయంలో ఉత్పత్తులను నిరంతరాయంగా అందించినందుకు ప్రశంసలు అందించాయి.

రెమిడెసివర్ ఉత్పత్తి పెంపుదలకు ప్రభుత్వం ఆమోదం

హైదరాబాద్, ఏప్రిల్ 15:రెమిడెసివర్ ఉత్పత్తిని ఎక్కువ చేసి, సరఫరాను మెరుగు పరచి ధరను తగ్గించాలని నిర్ణయించారు. దేశంలో రెమిడెసివర్ లభ్యత సరఫరా, ధరపై రెమిడెసివర్ ఉత్పత్తిదారులు, సంబంధిత వర్గాలతో కేంద్ర రేవులు జలమార్గాలు రసాయనాలు ఎరువుల శాఖ మంత్రి శ్రీ మనసుఖ్ మాండవీయ 2021 మార్చి 12, 13 తేదీల్లో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ప్రస్తుతం దేశంలో నెలకి 38.80 లక్షల రెమిడెసివర్ ఇంజెక్షన్లను ఉత్పత్తి చేయగల సామర్థ్యం వుంది. దీనిని ఏడు సంస్థలు ఉత్పత్తి చేస్తున్నాయి. దీనికి అదనంగా ఏడు ప్రాంతాల్లో నెలకి 10 లక్షల ఇంజెక్షన్లను ఉత్పత్తి చేయగల సామర్థ్యం వున్న ఆరు ఉత్పత్తిదారులకు యుద్ధ ప్రాతిపదికన అనుమతులు ఇవ్వాలని నిర్ణయించారు. ఇవికాకుండా నెలకు 30 లక్షల ఇంజెక్షన్లను ఉత్పత్తి చేయడానికి రంగం సిద్ధం చేశారు. దీనితో దేశంలో నెలకి 78 లక్షల రెమిడెసివర్ ఇంజెక్షన్లు అందుబాటులోకి వస్తాయి.

దేశ మార్కెట్ లో రెమిడెసివర్ అందుబాటులో ఉండేలా చూడడానికి రెమ్‌డెసివిర్,ఏపీఐ మరియు ఫార్ములా ఎగుమతులను 11.04.2021న డీజీఎఫ్టీ నిషేధించింది. ప్రభుత్వం జోక్యం చేసుకోవడం ఎగుమతి చేయడానికి సిద్ధం చేసిన నాలుగు లక్షల రెమిడెసివర్ ఇంజెక్షన్లను ఉత్పత్తిదారులు స్వదేశీ మార్కెట్ కు మళ్లించారు. స్వదేశీ మార్కెట్ కు అవసరమైన రెమిడెసివర్ ఇంజెక్షన్లను సరఫరా చేయడానికి ఈఓయూ/ సేజ్ యూనిట్లను కూడా సిద్ధం చేస్తున్నారు.

ఈ వారం చివరకి రెమిడెసివర్ ఇంజెక్షన్ ధరను 3,500 రూపాయల కన్నా తక్కువగా నిర్ణయించడానికి ఉత్పత్తిదారులు అంగీకరించారు. కోవిడ్ నివారణకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ నాయకత్వంలో జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతుగా ఉత్పత్తిదారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఆస్పత్రులు/ సంస్థలకు అవసరమైన పరిమాణంలో రెమిడెసివర్ ఇంజెక్షన్లను సరఫరా చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఉత్పత్తిదారులకు ప్రభుత్వం సూచించింది.

రెమిడెసివర్ ఇంజెక్షన్లను నల్ల బజారులోకి తరలించేవారిపైనా, ఎక్కువ ధరలకు అమ్ముతున్నవారిపైన, అక్రమంగా దాచి పెడుతున్న వారిపైన కఠిన చర్యలను తీసుకోవాలని డీసీజీఐ రాష్ట్రాలు, కేంద్ర నిఘా అధికారులను ఆదేశించింది. రెమిడెసివర్ ఇంజెక్షన్ల లభ్యతను నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది.

ఖరీఫ్ 2021 సీజన్లో ఎరువుల లభ్యత ఉండేలా పలు చర్యలు తీసుకున్న ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 15:ఖరీఫ్ 2021 సీజన్లో ఎరువుల లభ్యతను సమీక్షించడానికి, కేంద్ర మంత్రులు (కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్) డి. వి. సదానంద గౌడ, ఆ శాఖ సహాయమంత్రి మన్సుఖ్ మాండవియా 12.04.2021 న సాయంత్రం 04.00 గంటలకు ప్రముఖ తయారీదారులు / దిగుమతిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరువుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేశీయంగా లక్షిత ఉత్పత్తి గురించి, వివిధ కంపెనీల ఎరువులు/ముడిసరుకుల దిగుమతుల గురించి వివరంగా చర్చించారు. దేశంలో యూరియా లభ్యతకు సంబంధించి, రాబోయే కాలంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు వివిధ యూరియా యూనిట్ల పునరుద్ధరణకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఎరువుల పరిశ్రమ ప్రశంసించింది. ప్రస్తుతం నడుస్తున్న ఖరీఫ్ 2021 సీజన్లో ఏ ఒక్క రాష్ట్రంలోనూ యూరియా లభ్యతకు ఇబ్బందులు లేవని ఎరువులశాఖ కార్యదర్శి తెలిపారు.

ఖరీఫ్ 2021 సీజన్లో పోస్పాటిక్, పొటాసిక్ ఎరువులు సకాలంలో తగినంతగా రైతులకు అందుబాటులో ఉంచేందుకు ప్రతి కంపెనీ సంసిద్ధతను అంచనా వేశారు. ముడి పదార్థాలు, ఎరువుల ధరల పెరుగుదల , ఈ విషయంలో ప్రపంచ పోకడలు వంటి వివిధ సమస్యలను కంపెనీలు ఈ సందర్భంగా ప్రస్తావించాయి. దేశానికి మేలు చేసేలా రూపొందించిన వారి వ్యూహం గురించి తెలియజేశాయి. ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఐఐ) డైరెక్టర్ జనరల్ సతీశ్ చంద్ర ఖరీఫ్ మాట్లాడుతూ 2021 సీజన్ మొదటి మూడు నెలల డిమాండ్‌ను అందుకోవడానికి తగినన్ని నిల్వలు ఉన్నాయని ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు.

07.04.2021 నాటి నోటిఫికేషన్ ద్వారా ఇఫ్కో ఫాస్పాటిక్ ఎరువుల ధరల పెంచడానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ముడి పదార్థాల ధరల పెరుగుదలకు సంబంధించి కంపెనీల ఆందోళనలను ప్రభుత్వం అర్థం చేసుకుంది. యుఎస్ఎ, బ్రెజిల్ చైనా వంటి ప్రధాన ఎరువుల మార్కెట్లలో పోటీ, డిమాండ్ కారణంగా గత మూడు, నాలుగు నెలల్లో, ముడి పదార్థాలు, ఫినిష్డ్ ప్రొడక్టుల ధరలు గణనీయంగా పెరిగాయని కంపెనీలు విశదీకరించాయి. మొరాకో, రష్యా నుండి దిగుమతులపై యుఎస్ఎ కౌంటర్వైలింగ్ సుంకం విధించడం, మధ్యప్రాచ్య దేశాల నుంచి నరఫరాలను అమెరికాకు మళ్లించడంతో సరఫరా గొలుసు మారిందని కంపెనీలు తెలియజేశాయి. చైనాలో డిమాండ్ పెరగడం, దిగుమతులు తగ్గడం వల్ల భారత ఉపఖండానికి సరఫరాలు పడిపోయాయి. యూరప్, యుఎస్ఎ మార్కెట్లలో డీఏపీ ధరలు పెంచాలని అంతర్జాతీయ కంపెనీలు కోరుతున్నాయి. సరఫరా, ధరల వ్యవస్థను సజావుగా ఉంచేలా సరఫరాదారులను ఒప్పించడానికి దౌత్య మార్గం ద్వారా ప్రభుత్వ జోక్యం కోసం కంపెనీలు అభ్యర్థించాయి.

వివిధ రాష్ట్రాలకు వివిధ ఎరువుల అవసరాలను ఈ సందర్భంగా కార్యదర్శి (ఎరువులు) ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. వివిధ ఎరువుల సరఫరాల గురించి సకాలంలో తెలియజేయాలని కంపెనీలకు సూచించారు. కంపెనీలు రాబోయే రోజుల్లో రైతులకు సకాలంలో, తగినంత మొత్తంలో, సరసమైన ధరలకు అందిస్తామని కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు. రిటైల్ పాయింట్లు, హోల్‌సేల్ పాయింట్లు, రేక్ పాయింట్లు, గిడ్డంగులు మొదలైన వాటి వద్ద ఉన్న పాత రేట్ల ప్రకారమే అమ్ముతామని అన్ని ప్రధాన కంపెనీలు స్పష్టం చేశాయి. పోస్పాటిక్, పొటాసిక్ ఎరువుల ధరను మార్చడానికి ముందు, ఎరువుల శాఖను సంప్రదించాలని ఎరువులు, రసాయనాలశాఖ సహాయమంత్రి (కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్) అన్ని సంస్థలకు సూచించారు. ఎఫ్ఐఐతో పాటు కంపెనీలు ఒక బృందంగా ఏర్పడి అంతర్జాతీయ సరఫరాదారులతో చర్చలు జరుపుతాయని, పోస్పాటిక్, పొటాసిక్ ఎరువుల విషయంలో ముడిసరుకు, తుది ఉత్పత్తుల కోసం ఉత్తమమైన ఒప్పందాన్ని పొందడానికి వ్యూహాన్ని అవలంబిస్తామని పరిశ్రమ ప్రముఖులు హామీ ఇచ్చారు. వివిధ ఎరువులు సకాలంలో లభించేలా చూడటానికి పరిశ్రమ చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వారి ప్రయత్నాలకు తోడ్పడే అన్ని అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటాయని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ వనరుల నుండి ముడిసరుకులు, ఫినిష్డ్ ఫెర్టిలైజర్స్ సకాలంలో సరఫరా కావడానికి దౌత్య మార్గాల ద్వారా ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమంగా నిల్వ చేయడాన్ని అడ్డుకోవడం, ఎరువుల ట్యాగింగ్ తప్పనిసరి చేసేలా అన్ని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. ఖరీఫ్ 2021 సీజన్లో ఎరువుల లభ్యతకు ఇబ్బంది ఉండదని, ఈ విషయంలో అవసరమైన అన్ని సమష్టి ప్రయత్నాలు చేయాలని సమావేశం నిర్ణయించింది.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి..

కరీంనగర్. ఏప్రిల్ 15 (నేటినిజం ప్రతినిధి):యాసంగి ధాన్యం సేకరణ కోసం జిల్లాలో పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా తొలి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. చెర్లబూత్కూరులో ప్యాక్ అనుబంధంగా నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు మంత్రి. 45 రోజుల్లో రాష్ట్రం మెత్తం 6400కు పైగా కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు కోటి రూ.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామన్నారు. చెర్లబూత్కూరులో 17వేల క్వింటాళ్ల ధాన్యం గతంలో ఈ సెంటర్ ద్వారా కొనుగోలు జరిగిందని చెప్పారు. గౌరవ సీఎం కేసీఆర్ కృషితో కాళేశ్వరం జలాల ద్వారా ఎస్ఆర్ఎస్పీ 11ఆర్ కింద చెర్ల బూత్కూరుకి సమృద్ధిగా నీరుతోపాటు, నిరంతరాయ కరెంట్ వల్ల ఈ యాసంగిలో దాదాపు 20వేల క్వింటాళ్ల పైచిలుకు దిగుబడికి అంచనాతో ప్రతీ గింజ సేకరణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు మంత్రి గంగుల కమలాకర్. కరీంనగర్ జిల్లాలో 351 సెంటర్లను ప్రారంభిస్తున్నామన్నారు. ఎక్కడ అవసరమున్నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. దాదాపు 45 రోజుల్లో పూర్తికొనుగోళ్లు జరిగేలా జిల్లాలో 4 లక్షల 34వేల క్వింటాళ్ల ధాన్యం సేకరణ అంచనాతో కరోనా నేపథ్యంలో అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు. దేశం మెత్తంలో ఎక్కడ చూసినా కరోనా సాకుతో ఆర్థిక ఇబ్బందుల్ని చూపెడుతూ కొనుగోళ్లు బంద్ చేస్తుంటే సీఎం కేసీఆఱ్ ఎన్ని ఇబ్బందులు ఉన్నా కొనుగోళ్లు సజావుగా సాగేలా ఆదేశాలిచ్చారన్నారు. రైతులు సైతం ఒకేసారి లారీల లోడుతో కొనుగోలు కేంద్రాల వద్దకు రాకుండా, అధికారులు సూచించిన విధంగా టోకెన్ల వారీగా తేమ 17శాతానికి మించకుండా, తాలు, కచ్చ లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ఇబ్బందులు లేకుండా లబ్ది పొందాలని తెలియజేశారు. కొనుగోలు జరిగిన రెండు మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకే నేరుగా డబ్బులు జమచేస్తామన్నారు. ఇందుకోసం ప్రభుత్వమే గ్యారంటీతో బ్యాంకుల ద్వారా దాదాపు రూ.20వేల కోట్లను సిద్ధం చేసిందన్నారు.గతంలో మాదిరిగా ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా వరి ధాన్యం ఏ గ్రేడు రకానికి 1888, బి గ్రేడ్ 1867 రూపాయలు చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..

మెదక్, ఏప్రిల్ 15 మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో వరిధాన్యం కొనుగోలులో మొదటి జిల్లా కావాలని ఆమె అన్నారు. రైతులు నాణ్యమైన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని ఆమె సూచించారు. చివరి వరకు ప్రతి గింజను కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. అపోహలు విని రైతులు దళారుల చేతిలో మోసపోకూడదని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ లావణ్యరెడ్డి, జడ్పీటిసి సుజాత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నారాయణరెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు మాణిక్యరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పరశురామ్‌నాయక్, నాగమాధురి, సర్పంచ్ రేణుక రమేష్, ఏఈఓ ప్రశాంత్, సొసైటీ డైరెక్టర్ రాంరెడ్డి, ఉపసర్పంచ్ బాలయ్య, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

భవిష్యత్ ఆవిష్కర్తలు మరియు వ్యవస్థాపకులకు ప్రోత్సాహం అందించేందుకు భాగస్వామ్యాన్ని ప్రకటించిన అటల్ ఇన్నోవేషన్ మిషన్ & డసాల్ట్ సిస్టమ్స్

హైదరాబాద్, ఏప్రిల్ 15:భారతదేశంలో డిజిటల్ రిచ్ ఎకోసిస్టమ్ ఆఫ్ ఇన్నోవేషన్‌ను అందించడానికి మరియు దేశవ్యాప్తంగా ఉన్న యువ ఔత్సాహికుల్లో స్టైమ్ ఆధారిత ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి సంయుక్తంగా పనిచేయడానికి అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఎఐఎం), నీతి ఆయోగ్ ఈ రోజు డసాల్ట్ సిస్టమ్స్ ఫోండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాయి.

ఎఐఎం ప్రధాన కార్యక్రమాలలో ఒకటైన అటల్ టింకరింగ్ ల్యాబ్స్ (ఎటిఎల్‌లు) పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించాయి. 3 డి టెక్నాలజీస్ మరియు వర్చువల్ సాంకేతికతలో విద్య మరియు పరిశోధన యొక్క భవిష్యత్తును మార్చడానికి అంకితం చేయబడిన డసాల్ట్ సిస్టమ్స్ ఫోండేషన్..ఎటిఎల్ కార్యక్రమానికి మూడు విస్తృత రంగాలలో సహకరించడానికి సిద్ధంగా ఉంది. వాటిలో ప్రాజెక్ట్ బేస్డ్, సెల్ఫ్-పేస్డ్ లెర్నింగ్ కంటెంట్, హాకథాన్స్ మరియు ఛాలెంజిస్ మరియు దేశాల మధ్య విద్యా సహకారం మొదలయినవి ఉన్నాయి.

డసాల్ట్ సిస్టమ్స్ ఫోండేషన్ ఆ సంస్థ సిఎస్ఆర్ లక్ష్యాలలో భాగంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించి అభివృద్ధి చేసింది. డాక్యుమెంట్ చేయబడిన స్వీయ-అభ్యాస శిక్షణ మరియు బోధనకు సంబంధించిన ప్లేబుక్, దృశ్య అవగాహన కోసం తగిన వీడియోలతో వారు ఎటిఎల్ విద్యార్థులతో భాగస్వామ్యం చేస్తారు. వారు డిజిటల్‌గా వీటిని ఉపయోగించవచ్చు. ఈ ప్లేబుక్‌లో ఉపాధ్యాయుల కోసం బోధనా వీడియోలు ఉంటాయి. తద్వారా దీనిని నిపుణుల కనీస మద్దతుతో అమలు చేయవచ్చు. ఈ కంటెంట్ ఎటిఎల్‌లతోపాటు భారతదేశంలోని ఇతర పాఠశాలల విద్యార్థుల ఉపయోగించుకునేందుకు అందుబాటులో ఉంటుంది.

ఈ ఎస్ఓఐ కింద డసాల్ట్ సిస్టమ్స్ ఫోండేషన్ ఎటిఎల్‌ల కోసం వినూత్న సవాళు / హాకథాన్‌లను రూపకల్పన చేస్తుంది మరియు నిర్వహిస్తుంది. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులలో సమస్య పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ మరియు సాంకేతిక ఆధారిత అన్వేషణాత్మక అభ్యాస నైపుణ్యాలు మరియు ఆవిష్కరణ సంస్కృతిని ప్రోత్సహిస్తుంది.

ఈ రోజు ఎస్ఓఐ వర్చువల్ సెషన్లో ఏఐఎం,నీతి ఆయోగ్ మిషన్ డైరెక్టర్ ఆర్ రమణన్ మాట్లాడుతూ, "అటల్ ఇన్నోవేషన్ మిషన్ భాగస్వామ్యాన్ని డసాల్ట్ సిస్టమ్స్ ఫోండేషన్‌తో ప్రారంభించడం ఆనందంగా ఉంది. మిషన్ క్రిటికల్ సిస్టమ్స్ రూపకల్పన మరియు ఇంజనీరింగ్‌లో డసాల్ట్ సిస్టమ్స్ ప్రపంచ నాయకులు. ఇది మా ఎటిఎల్ టింకరింగ్ ల్యాబ్ విద్యార్థులకు శాస

పోషకాహారంపై అవగాహన లక్ష్యంగా 'ఆహార క్రాంతి' కార్యక్రమం ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 15: "ఆహార క్రాంతి" కార్యక్రమాన్ని,.. విజ్ఞాన భారతి (విభా), ప్రపంచ భారతీయ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల' వేదిక (జిస్ట్-జి.ఐ.ఎస్.టి.), విజ్ఞాన ప్రసార్, ప్రవాసీ భారతీయ అకాడమిక్, సైంటిఫిక్ సంపర్క్ (ప్రభాస్) వంటి సంస్థలు కలసికట్టుగా ప్రారంభించాయి. 'ఉత్తమ ఆహారం- ఉత్తమ అవగాహన' అన్న ధ్యేయంతో ఈ కార్యక్రమానికి రూపకల్పన జరిగింది.

దేశంలోను, ప్రపంచ వ్యాప్తంగానూ ఎదురవుతున్న 'ఆకలి బాధలు, విపరీతమైన వ్యాధులు' అన్న సమస్యను నిర్మూలించే లక్ష్యంతో ఉద్యమ కార్యక్రమంగా "ఆహార క్రాంతి'' పథకానికి రూపుద్దిద్దారు. వాస్తవానికి మనం తీసుకుంటున్న ఆహారానికి రెండు రెట్లకు మించిన పరిమాణంలో మనదేశంలో ఆహారోత్పత్తి జరుగుతోందని పలు అధ్యయనాలు అంచనా వేస్తున్నాయి. అయినా, మనదేశంలో ఎక్కువ మందికి పౌష్టికాహార లోపం సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నారు. పౌష్టికాహారం గురించి జనంలో తగిన అవగాహన లోపించడమే ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో భారతీయ సంప్రదాయసిద్ధమైన ఆహారం గొప్పతనాన్ని, ఆహార విలువలను, స్థానికంగా లభించే పండ్లు, కూరగాయల రోగనిరోధక శక్తిని, సమతుల ఆహారం సృష్టించే అద్భుతాలను గురించి ప్రజలకు తగిన అవగాహన కల్పించేందుకు ఆహార క్రాంతి కార్యక్రమాన్ని తయారు చేశారు. స్థానికంగా లభించే పండ్లలో, కూరగాయల్లో నిక్షిప్తమైన సమతుల పోషకాహార విలువలపై దృష్టిని మరోసారి కేంద్రీకరించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుంది.

విజ్ఞాన భారతి. జిస్ట్ వేదిక వంటి సంస్థలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి చొరవ తీసుకోగా, ఈ పథకంలో పాలు పంచుకోవడానికి మరిన్ని ఇతర సంస్థలు కూడా ముందుకు వచ్చాయి. ఇందుకోసం తమ అనుభవాన్ని, వనరులను సమీకరించేందుకు అవి తమ అంగీకారం తెలియజేశాయి. దీనికి తోడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన మంత్రిత్వ శాఖలు, సంస్థలు,.. కేంద్ర శాస్త్రవిజ్ఞాన, సాంకేతిక పరిజ్ఞాన శాఖకు చెందిన స్వతంత్ర ప్రతిపత్తి సంస్థ అయిన విజ్ఞాన్ ప్రసార్, ప్రభాస్ సంస్థ కూడా కార్యక్రమానికి అసరమైన సహాయ సహకారాలు అందించాయి. ఒక వైపు కార్యక్రమం ముందుకు సాగుతుండగా, మరిన్ని సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి సంసిద్ధత వ్యక్తం చేశాయి.

ఆహార క్రాంతి కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో ఆవిష్కరించిన సందర్భంగా కేంద్రమంత్రి డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ కార్యక్రమమైన ఆహార క్రాంతి పథకాన్ని అన్నపూర్ణ మాత చైత్ర నవరాత్రి రోజున ప్రారంభించడం ఎంతో సముచితమని అన్నారు.

''ప్రస్తుతం కోవిడ్-19 వంటి మహమ్మారి వైరస్ దాడితో దేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో వైరస్ దాడి తీవ్రతను తగ్గించేందుకు సమతుల ఆహారం ఒక ప్రత్యేక ఆయుధంగా పనిచేస్తుంది. ఇలాంటి తరుణంలో సమతుల ఆహారం ప్రాముఖ్యతను తెలియజెప్పడం, ఆ అంశంపై అవగాహన కల్పించడం గతంలోకంటే మరింత ముఖ్యం.'' అని ఆయన అన్నారు.

విదేశాల్లోని భారతీయ శాస్త్రవేత్తలు ఈ ఉద్యమ కార్యక్రమంలో ముందువరుసలో ఉండటం అభినందనీయమన్నారు. "సమతుల ఆహారంపై సందేశాన్ని ప్రతి భారతీయుడికి చేర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ప్రశస్తమైనది. ఈ కార్యక్రమంకోసం మీరు రూపొందించిన చిహ్నం కూడా ఎంతో ప్రశంసనీయం, ఉత్తమ ఆహారం, ఉత్తమ అవగాహన అనే నినాదం దేశ ప్రజలందరినీ సమైక్యం చేస్తుంది. కలసికట్టుగా నడిపిస్తుంది." అని ఆయన అన్నారు.

ఆహార క్రాంతి పథకానికి ప్రజా ఉద్యమ కార్యక్రమంగా తగిన రూపురేఖలు తీర్చిద్దేందుకు తమ సేవలందించిన జిస్ట్ సంస్థకు చెందిన డాక్టర్ యెల్లోజీ రావు మిరాజ్కర్, డాక్టర్ శ్రీనివాసరావు, ప్రఫుల్ కృష్ణల సేవలను కేంద్రమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. "మీరంతా మీ సామర్థ్యంతో ఓ భారీ కార్యక్రమాన్ని చేపట్టారని మాకు తెలుసు. ఇది సామాన్య ప్రజలకు చేరడానికి హరిత విప్లవం, క్షీర విప్లవం లాగా అనేక సంవత్సరాలపాటు ముందుకు సాగాలి." అని ఆయన అన్నారు.

సుసంపన్నమైన సమాజానికి ఆరోగ్యవంతులైన వ్యక్తుల నాయకత్వం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ విషయంలో భారతీయ ఆయుర్వేద వైద్య విధానం యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఈ రోజున మనం ఎదుర్కొనే అనేక ఆరోగ్య సమస్యలను, సామాజిక సవాళ్లను పరిష్కరించేందుకు ఈ వైద్య విజ్ఞానాన్ని వినియోగించాల్సిన తరుణం ఆసన్నమైందని కేంద్రమంత్రి అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికీ ఉత్తమ ఆహారం ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించడమే ఆహార క్రాంతి లక్ష్యమన్నారు. దేశంలోని అన్ని మూలలకూ ఈ సందేశం చేరేలా సమాజంలోని ప్రతి వర్గానికి ఈ కార్యక్రమంలో ప్రమేయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

విజ్ఞాన్ ప్రసార్ సంస్థ డైరెక్టర్ నకుల్ ప్రశార్ మాట్లాడుతూ,..ఆహార క్రాంతి కార్యక్రమం పలు రకాలుగా పనిచేస్తుందన్నారు. సమతుల ఆహారంపై మరింత అవగాహన, మెరుగైన పోషక విలువలు, మెరుగైన వ్యవసాయం వంటి అంశాలను ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తుందన్నారు. ఉత్తమ ఆహారం ఆవశ్యకతకు సంబంధించిన సందేశాలను పాఠ్యాంశాల ద్వారా, ఇతర బోధనా పద్ధతుల ద్వారా ఈ పథకం వ్యాపింపజేస్తుందన్నారు. కార్యక్రమానికి సంబంధించిన అంశాలను ఇంగ్లీషు, హిందీలతోపాటుగా అన్ని స్థానిక భాషల్లోనూ ఆన్ లైన్ ద్వారా, ఇతర మార్గాలద్వారా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉపాధ్యాయులకు శిక్షణపై ఈ కార్యక్రమం దృష్టిని కేంద్రీకరిస్తుందని, తద్వారా పెద్దసంఖ్యలో విద్యార్థులకు సందేశాన్ని అందజేస్తారని, విద్యార్థుల ద్వారా వారి కుటుంబాలకు, చివరకు సమాజానికి పౌష్టికాహార సందేశం అందుతుందని ఆయన చెప్పారు.

'ఆహార క్రాంతి' కార్యక్రమంపై ఇంగ్లీష్, హిందీ భాషల్లో వెలువరించిన నెలవారీ సమాచార లేఖలను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు. విజ్ఞాన ప్రసార్ సంస్థ ఈ సమాచార లేఖలను ప్రచురిస్తోంది.

విజ్ఞాన భారతి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ విజయ్ భట్కర్, ప్రభాస్ సంస్థకు చెందిన ధ్యానేశ్వర్, విజ్ఞాన భారతి ప్రధాన కార్యదర్శి సుధీర్జీ భదోరియా, జాతీయ నిర్వాహక కార్యదర్శి జయంత్ సహస్ర బుధే, జిస్ట్ వేదికకు చెందిన డాక్టర్ యెల్లోజీరావు మిరాజ్కర్, డాక్టర్ శ్రీనివాసరావు, ప్రఫుల్ కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వినూత్నకార్యక్రమం ప్రపంచం యావత్తూ అనుసరించదగిన ఆదర్శ పథకంగా నిలిచిపోగలదన్న ఆశాభావాన్నివారు వ్యక్తంచేశారు

కొవిడ్‌పై పోరు.. ఫ్రీగా ఆక్సిజన్ పంపిస్తున్న ముకేశ్ అంబానీ

ముంబై, ఏప్రిల్ 15:: మహారాష్ట్రలో కరోనా మహమ్మారిపై పోరుకు భారత కుబేరుడు ముకేశ్ అంబానీ తన వంతు సాయం చేస్తున్నారు. తన రిఫైనరీలలో ఉత్పత్తి అయిన ఆక్సిజన్‌ను ముంబైకి పంపిస్తున్నారు. గుజరాత్‌లో ప్రపంచంలోనే అతిపెద్దదైన రిఫైనింగ్ కాంప్లెక్స్ కలిగి ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్.. జామ్‌నగర్ నుంచి మహారాష్ట్రకు ఉచితంగా ఆక్సిజన్‌ను సరఫరా చేస్తున్నట్లు సంస్థ అధికారి ఒకరు వెల్లడించారు.

అటు మహారాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా ఈ విషయాన్ని ట్విటర్‌లో వెల్లడించారు. రిలయెన్స్ నుంచి 100 టన్నుల ఆక్సిజన్ మహారాష్ట్రకు వస్తోందని ఆయన మరాఠీలో ట్వీట్ చేశారు. కరోనా సెకండ్ వేవ్ ఉద్ధృతంగా ఉన్న వేళ హాస్పిటల్స్‌లో తగినంత ఆక్సిజన్ లేక కొవిడ్ పేషెంట్లు చనిపోతున్నారు. దీంతో తన పెట్రోలియం ఉత్పత్తుల కోసం తయారు చేస్తున్న ఆక్సిజన్‌లో కొంత భాగాన్ని ఆసుపత్రుల్లో వినియోగించడానికి వీలుగా మార్చి రిలయెన్స్ పంపిస్తోంది.

అటు కేరళలోని కొచ్చిలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ కూడా 20 టన్నుల ఆక్సిజన్‌ను సిద్ధంగా ఉంచింది. దీనిని ఆసుపత్రుల్లో ఉపయోగించేందుకు వీలుగా మలచి సరఫరా చేస్తోంది.

లాభాల్లో ముగిసిన మార్కెట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 15:దేశంలో కరోనా కల్లోలంతో ఇటీవల భారీ నష్టాలను చవిచూసిన స్టాక్‌మార్కెట్లు మళ్లీ లాభాల బాటపట్టాయి. కీలక రంగాల షేర్లలో కొనుగోళ్ల అండతో వరుసగా రెండో రోజు లాభాలను దక్కించుకున్నాయి. ఇవాళ ఉదయం నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ దాదాపు 800 పాయింట్ల మేర హెచ్చుతగ్గులను ఎదుర్కొంది. అయితే చివరి గంటలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 259 పాయింట్లు లాభపడి 48,804కి చేరుకుంది. నిఫ్టీ 77 పాయింట్లు పుంజుకుని 14,581 వద్ద స్థిరపడింది.

భారత్‌లో కరోనా కొరతను అధిగమించేందుకు గానూ విదేశీ టీకాలకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు ప్రకటించిన కేంద్రం నిర్ణయంతో గత సెషన్‌లో జోరుగా సాగిన సూచీలు.. నేడు కూడా అదే ఉత్సాహంతో ప్రారంభమయ్యాయి. 48,512 పాయింట్లతో ట్రేడింగ్‌ను మొదలుపెట్టిన సెన్సెక్స్.. ఆరంభంలో కాస్త ఒడుదొడుకులను ఎదుర్కొంది. ఒక దశలో 48,010.55 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. అయితే లోహ, ఫార్మా రంగాల షేర్లలో కొనుగోళ్ల అండతో మళ్లీ పుంజుకున్న సూచీ 48,887 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 259.62 పాయింట్ల లాభంతో 48,803.68 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 76.70 పాయింట్లు లాభపడి 14,681.50 వద్ద ముగిసింది.

జాతీయ విపత్తుగా కరోనా : ప్రధానికి మహా సీఎం లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:: కరోనా మహమ్మారిని కేంద్ర ప్రభుత్వం జాతీయ వైపరీత్యంగా పరిగణించాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే లేఖ రాశారు. కరోనాను జాతీయ విపత్తుగా ప్రకటిస్తే రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధులను (ఎస్డీఆర్ఎఫ్) నిధులను కరోనా సాయం కింద బాధితులకు వెచ్చించే వెసులుబాటు కలుగుతుందని లేఖలో ఉద్ధవ్ పేర్కొన్నారు.చిరు వ్యాపారులకు ఊరట ఇచ్చేలా మార్చి, ఏప్రిల్ మాసాలకు సంబంధించి జీఎస్టీ రిటన్స్ దాఖలు గడువును పొడిగించాలని కోరారు.

రానున్న రోజుల్లో రైతు విజ్ఞాన కేంద్రాలుగా రైతు వేదికలు

-సొంత నిధులతో ముగ్దుంపూర్ రైతువేదిక నిర్మించి ప్రారంభించిన మంత్రి గంగుల కమలాకర్
-రైతు బాధలు తెలిసిన రైతు భాందవుడు ముఖ్యమంత్రి కేసీఆర్
-పంట దిగుబడులు పెంచిన ఘనత సీఎందే
-రైతుని రారాజును చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిరంతర కృషీ
-రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్:

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 15 (నేటినిజం ప్రతినిధి): రైతు వేదికలు రానున్న రోజుల్లో రైతు విజ్ఞాన కేంద్రాలుగా రైతులకు ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.గురువారం కరీనంగర్ ముగ్దుంపూర్ లో సొంత నిధులతో నిర్మించిన రైతు వేదికను అధికారులు, నాయకులు, రైతుల సమక్షంలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రైతులు వేదికలు రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా రైతులకు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి అన్నారు. రైతు బాధలు తెలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఏం చేస్తే మేలు జరుగుతుందని ఆలోచించి పరిపాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. ఒకనాడు కచేరీల దగ్గర చేరి రైతులు సాదక భాదకాలు పంచుకొనేటోళ్లు, కానీ నేడు కచేరీలు మాయమయ్యాయని, దాంతో రైతులకు వేదికలే లేకుండా పోయాయని మంత్రి అన్నారు. ఈ పరిస్థితి లేకుండా చేయడానికే దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి రైతు వేదికలకు అంకురార్పణ చేశారని మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా త్వరితగతిన రైతు వేదిక నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించుకున్నందుకు ఆనందంగా ఉందని,సహకరించిన అధికారులకు, నాయకులకు, రైతులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. తన సొంత నిధులతో తన అన్నగారైన కీ.శే. గంగుల ప్రభాకర రావు స్మారకార్థం ఆయన పేరు మీద కట్టించానని మంత్రి పేర్కొన్నారు. బద్దిపల్లి, ముగ్దుంపూర్ రైతుల అవసరాలు తీర్చే విధంగా విశాలంగా రైతు వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ రాకముందు పల్లెలకు ఇప్పటి పల్లెలకు తేడా గమనించాలన్నారు. స్వరాష్ట్రానికి ముందు, స్వరాష్ట్రం తర్వాత భూమి విస్తీర్ణం పెరగకున్నా నాటికన్నా నేడు పంటలు ఎందుకు సమృద్ధిగా పెరుగుతున్నాయో ప్రజలంతా గమనించాలని మంత్రి అన్నారు. తన ప్రాణాల్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ సాధించిందే ఇందుకన్నారు. పక్కనే గోదావరి పారుతున్నా గతంలో ముగ్దుంపూర్లో పంటలు పండలేదని, నీళ్లులేక, కరెంటు లేక, సగం పొలాలు బీడువారి పోయేవని, పంటలు లేక రైతులు అప్పుల పాలై భూములు అమ్ముకునే దౌర్భాగ్యం ఉండేదని మంత్రి తెలిపారు. కానీ నేడు కాళేశ్వరం పూర్తి కావడంతో కెనాల్లో క్రాస్ రెగ్యులేటర్ కట్టడంకోసం స్వయంగా చొరవతీసుకొని ముగ్దుంపూర్ కు నీళ్లు తెచ్చామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో నీళ్లు, కరెంట్ నిరంతరాయంగా అందుబాటులో ఉన్నాయని తద్వారా పూర్తి భూమిని రైతులు సాగుచేసుకుంటూ యావద్దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ కు నిలుపరాని మంత్రి కొనియాడారు. పంట కొనుగోలు చేసిన రెండు మూడు రోజుల్లోపే రైతుల అకౌంట్లలో డబ్బులు పడాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు ప్రస్తుతం ఆ ఆదేశాల్ని అమలు చేస్తూ ప్రతీ గింజనూ కొంటున్నామని తెలిపారు. ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రైతు భీమా ద్వారా ఐదు లక్షలు అందించే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని మంత్రి అన్నారు. రైతుబందు వంటి విప్లవాత్మక పథకాలతో రైతుని రారాజుని తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని, అన్నారు. కరోనాతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా సంక్షేమాన్ని కొనసాగిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. రైతు వేదికల్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని, అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ రైతు వేదికల ద్వారా రైతులు అందిపుచ్చుకొని సీఎం కేసీఆర్ తో విడియో కాన్ఫరెన్స్ ద్వారా మన గ్రామ పంటల వివరాల్ని అందించేలా రూపుదాల్చాలని మంత్రి ఆకాంక్షించారు. కొత్తపల్లి చెరువు, ఎక్కడికక్కడ చెక్ డ్యాంలు నిర్మించుకుంటూ భూగర్భ జలాల్ని పెంపొందించుకొని నీటిని అందిపుచ్చుకుందామని మంత్రి తెలిపారు. రైతు సంక్షేమంతో పాటు అభివృద్ధి పనుల్లోనూ తెలంగాణ ప్రభుత్వం దూసుకుపోతుందని మంత్రి పేర్కొన్నారు. అద్దంలా రోడ్లను తీర్చిదిద్దామని, అతి త్వరలోనే కరోనా సంక్షోభం సమిసిపోతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, ఎంపిపి, కాశెట్టి శ్రీనివాస్, మార్కెటింగ్ చైర్మన్, ఎంపిటిసి, జెడ్పీటిసి, పాక్స్ చైర్మన్ శ్యాం సుందర్, ఆనంద్, అగ్రికల్చర్ ఆఫీసర్, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు, సర్పంచులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆక్సిజెన్ అందుబాటు మీద కలవరం నివారణకు సాధికార బృందం సూచనలు

హైదరాబాద్, ఏప్రిల్ 15:కోవిడ్ బాధితుల చికిత్సలో వైద్యపరమైన ఆక్సిజెన్ పాత్ర అత్యంత కీలకం కావటంతో తగిన నిల్వలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పరిశ్రమలు, అంతర్గత వర్తక ప్రోత్సాహక విభాగం కార్యదర్శి డాక్టర్ గురుప్రసాద్ మహాపాత్ర అధ్యక్షతన అంతర్ మంత్రిత్వశాఖల సాధికార అధికారుల బృందం 2020 మార్చిలో ఏర్పాటైంది. ఇందులో ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వశాఖ, జౌళి మంత్రిత్వశాఖ, ఆయుష్ మంత్రిత్వశాఖ, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ కు చెందిన సీనియర్ అధికారులు సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్నారు. బాధిత రాష్ట్రాలకు ఆక్సిజెన్ తోబాటు వైద్య పరికరాలు, పనిముట్లు తగిన పరిమాణంలో అందుబాటులో ఉండేట్టు చూడటం ఈ బృందం పని.

గత ఏడాది కాలమ్లో ఈ సాధికార బృందం ఎప్పటికప్పుడు ఆక్సిజెన్ సహా అత్యవసర వైద్య పరికరాలు, సామగ్రి అందుబాటులో ఉండేట్టు చూస్తూ పరిస్థితిని సమీక్షిస్తూ వస్తోంది. ఎటువంటి సవాలునైనా ఎదుర్కోగలిగేలా సిద్ధంగా ఉంది. ప్రస్తుత సందర్భంలో కోవిడ్ మళ్లీ విజృంభించిన నేపథ్యంలో సరఫరాలు పునరుద్ధరించి అవసరానికి తగినట్టు అందేలా చూస్తోంది.తరచూ బాధిత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతూ వస్తోంది. అదే సమయంలో ఆక్సిజెన్ తయారీ, సరఫరాదారులతోనూ సమన్వయం చేస్తూ, అవసరమైన రాష్ట్రాలకు సకాలంలో అందేలా చూస్తోంది.

ప్రస్తుతం దేశంలో తగినంత ఆక్సిజెన్ ఉత్పత్తి సామర్థ్యం ఉండటం గమనార్హం. ప్రస్తుత ఉత్పత్తి సామర్థ్యం రోజుకు దాదాపు 7127 మెట్రిక్ టన్నులు కాగా మిగులు ఆక్సిజెన్ ను సైతం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.ఆక్సిజెన్ వినియోగం పెరుగుదలకు అనుగుణంగా సాధికార బృందం ఆదేశాలతో గత రెండు రోజులుగా నూటికి నూరుపాళ్ళ సామర్థ్యానికి అనుగుణంగా ఉత్పత్తి జరుగుతోంది. ఈ నెల 12న దేశంలో ఆక్సిజెన్ వినియోగం 3842 మెట్రిక్ టన్నులు కాగా అది ఉత్పత్తిలో 54 శాతం మాత్రమే కావటం గమనార్హం. అత్యధికంగా ఆక్సిజెన్ వాడుకుంటున్న రాష్ట్రాలు- మహారాష్ట్ర, గుజరాత్, మధ్య ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, ఢిల్లీ కాగా ఆ తరువాత స్థానాల్లో చత్తీస్ గఢ్, పంజాబ్, రాజస్థాన్ ఉన్నాయి.

కోవిడ్ కేసులు పెరుగుతూ ఉండటంతో ఆక్సిజెన్ నిల్వలు అందుబాటు సైతం రాష్ట్రాల అవసరాలకు తగినట్టుగా ఉండాల్సి ఉంది. తయారీ సంస్థల దగ్గర నిల్వలు 50 వేల మెట్రిక టన్నులకి పైగా ఉన్నాయి. ఇప్పుడు పెంచిన ఉత్పత్తి, నిల్వల కారణంగా అవసరాలకు ఏమాత్రం లోటు వచ్చే అవకాశమే లేదు. అదే సమయంలో రాష్ట్రాలు కూడా ఆక్సిజెన్ ను హేతుబద్ధంగా వాడాలని, వృధా కాకుండా చూడాలని సాధికార బృందం సూచిస్తోంది. అన్ని జిల్లాలకూ అవసరానికి తగినట్టు సాఫీగా సిలిండర్లు, ట్యాంకర్లు అందేలా చూడటానికి అన్ని రాష్ట్రాలూ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని కూడా సూచించింది.

సాధికార బృందం ఈ దిగువ పేర్కొన్న విధంగా బాధిత రాష్ట్రాలకు ఆక్సిజెన్ సాఫీగా అందటానికి రకరకాల చర్యలు తీసుకుంటోంది:ప్రతి ఆక్సిజెన్ ప్లాంట్ దాని ఉత్పత్తి సామర్థ్యానికి తగినట్టుగా ఉత్పత్తి పెంచటం, దీనివలన 100 శాతం ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించటం ద్వారా లోటు లేకుండా చూడటం

స్టీల్ ప్లాంట్స్ లో అందుబాటులో ఉన్న అదనపు నిల్వలు వాడుకోవటం. గత కొద్ది రోజుల్లో స్టీల్ ప్లాంట్లలో ఉత్పత్తి పెరగటం వలన వాటినుమ్చి 14,000 మెట్రిక్ టన్నులు అందుబాటులోకి వచ్చింది.

ఆక్సిజెన్ ఉత్పత్తి చేసే రాష్ట్రాల సమాచారాన్ని. స్టీల్ ప్లాంట్ల సమాచారాన్ని అందుబాటులో ఉంచటం వలన స్పష్టత పెరగటం, అందుబాటులో ఉన్నదనే ధీమా పెరగటం సాధ్యమవుతుంది. అందువలన మహారాష్ట్రకు రోజూ డోల్వి (మహారాష్ట్రలోని జె ఎస్ డబ్ల్యు నుంచి సకాలంలో అందగలదు. చత్తీస్ గఢ్ కు భిలాయ్ లోని సెయిల్ నుంచి, కర్నాటకకు బళ్ళారిలోని జె ఎస్ డబ్ల్యు నుంచి, మధ్య ప్రదేశ్ కు చత్తీస్ గఢ్ లోని భిల్లాయ్ ఉక్కు కర్మాగారం నుంచి అందుకునే వెసులుబాటు కలుగుతుంది.

ఇప్పుడున్న సవాలు ఆక్సిజెన్ తక్కువ అవసరమున్న రాష్ట్రాల నుంచి ఎక్కువ అవసరమున్న రాష్ట్రాలకు తరలించటమే. అందువలన ఆ సమాచారాన్ని అందుబాటులో ఉంచితే సమస్య తీరుతుంది. అందుకే తయారీదారుల సమాచారఅన్ని అవసరమున్న రాష్ట్రాలకు తెలియజేస్తున్నారు. భారత ప్రభుత్వం, రాష్ట్రాలు సమన్వయంతో దీన్ని సాధించగలుగుతున్నాయి. ప్రస్తుతం ఏప్రిల్ 30 వరకు ఎలాంటి సమస్యా లేకుండా తగినన్ని ఆక్సిజెన్ నిల్వలున్నాయి.

రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వశాఖ, రైల్వే మంత్రిత్వశాఖ, వివిధ రాష్ట్రాల రవాణాశాఖల అధికారులతో ఒక ఉపసంఘం ఏర్పాటైంది.దీని వలన ద్రవ రూప ఆక్సిజెన్ ట్యాంకర్ల రవాణా సులభతరమైంది. రైళ్ళ ద్వారా రవాణాకు కూడా చర్యలు తీసుకుంటున్నారు.

ఆక్సిజెన్ ట్యాంకర్లు నిరాటంకంగా ప్రయాణించటానికి ఈ దిగువ చర్యలు తీసుకుంటున్నారు:నైట్రోజెన్ ట్యాంకర్లను ఆక్సిజెన్ సరఫరాకు వాడుకునేలా పెట్రోలియం అండ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ ఆదేశాలిచ్చింది. దీనివలన అందుబాటులో ఉండే ట్యాంకర్ల సంఖ్య పెరిగింది.

ఇతర రాష్ట్రాల రిజిస్ట్రేషన్ లేని వాహనాలు సైతం ఆక్సిజెన్ రవాణా చేయటానికి ఎలాంటి అవరోధాలూ ఉండవు.

పారిశ్రామిక సిలిండర్లను సైతం ఆక్సిజెన్ నింపి సరఫరా చేయటానికి అనుమతించారు. రాష్ట్రాలవారీ వాడకం నిబంధన ఉండదు.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ మరో లక్ష ఆక్సిజెన్ సిలిండర్ల కొనుగోలుకు అనుమతి పొందింది.

ఆస్పత్రులలో సొంతగా ఆక్సిజెన్ తయారుచేసుకోవటానికి వీలుగా అనుమతించిన ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించారు.

ఆక్సిజెన్ ఎక్కువ అవసరమున్న రాష్ట్రాల పరిస్థితి మీద రోజువారీ సమీక్ష. ఆక్సిజెన్ తయారీ సంస్థలు, స్టీల్ ప్లాంట్లు కూడా ఇందులో పాల్గొంటాయి. దీనివలన ఏ రాష్ట్రపు సమస్య అయినా పరిష్కారం సులభమవుతుంది. అంతర్రాష్ట్ర రవాణా సమస్యలు తలెత్తవు. రోజువారీ అవసరాలు, సరఫరా మీద అవగాహన్ రావటానికి లోపాలు నివారించటానికి వీలవుతుంది.

ఆక్సిజెన్ అవసరలు అనూహ్యంగా పెరిగాయని, ఏప్రిల్ 30 నాటికి అవసరమయ్యే ఆక్సిజెన్ డిమాండ్ కూడా కొన్ని రాష్ట్రాలలో చాలా ఎక్కువగా చూపారని, కోవిడ్ కేసులతో పొంతనలేకుండా అవసరాలు ఉన్నాయని ఈ సమీక్షా సమావేశం సందర్భంగా వెల్లడైంది. అందువలన ఆ రాష్ట్రాలలో ఆక్సిజెన్ వాడకంలో హేతుబద్ధతను కూడా సమీక్షించాలని నిర్ణయించారు.

ఆక్సిజెన్ అవసరాలను, సరఫరాను ఈ సాధికార బృందం ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంది. ఎక్కడా అవాంతరం కలగని విధంగా ఆక్సిజెన్ అందుబాటులో ఉండేట్టు చూడాలని నిర్ణయించింది.

నారాయణఖేడ్ మండలం నిజాంపేట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి..!

సంగారెడ్డి ఏప్రిల్ 15 (నేటినిజం ప్రతినిధి) గురువారము నాడు డి సి యం ఎస్ అధ్యక్షులు మల్కాపురం శివకుమార్ అధ్యక్షతన నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి నారాయణఖేడ్ మండలం నిజాంపేట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టరు వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ వెంకట్ రాములు, జడ్పీటీసీ లక్ష్మి రవీందర్ నాయక్, ఎంపీటీసీ సబితా లింగారెడ్డి, సర్పంచ్ కె. జగన్‌చారి, ఉప సర్పంచ్ రామ్ చందర్, నిజాంపేట్, ఎంపీపీ చాంది భాయి, వైస్ ఎంపీపీ , వ్యవసాయ శాఖ అధికారులు తదితర పాల్గొన్నారు.

చెరువులు, కుంటలను నిత్యం పర్యవేక్షించాలి

వికారాబాద్, ఏప్రిల్ 15:: జిల్లాలోని వికారాబాద్ నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు విడుదల కోసం ఇరిగేషన్ అధికారులు నిత్యం చెరువులు, కుంటలను ఎప్ప